జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :04 సంచిక :156 పేజీలు 8 వెల : 5 ఆదివారం 05 ఏప్రిల్ 2026

## విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను
జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్ UM TV
Contact : 94401 40418, 63038 17489



## కెసిఆర్ క్యాంప్ కార్యాలయంపై దాడి
రేవంత్ ఆదేశాలతోనే దాడికి వ్యూహం
తీవ్రంగా ఖండించిన హరీష్ రావు

2లో..



## తెలంగాణ సంపద కొల్లగొడుతున్న రేవంత్
కాంగ్రెస్ ఎన్నికల ఫండ్ కోసం రాష్ట్ర సంపద తరలింపు
బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ ఘాటు విమర్శలు

2లో..

## అమరావతిపై తీర్మానం శాశ్వతం కాదు
సకాలంలో పూర్తి చేయకపోతే ఆలోచిస్తాం
బొత్స సత్యనారాయణ సంచలన వ్యాఖ్యలు



రైతులకు గిట్టుబాటు ధరలు లభించడం లేదని, మామిడి పండ్లలో కూడా కల్తీ జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అమరావతి నిర్మాణం విషయానికి వస్తే, గతంలో టీడీపీ ప్రభుత్వంలో కేవలం 5 శాతం పనులే పూర్తయ్యాయని బొత్స పేర్కొన్నారు.

2లో..

# అమరావతి నిర్మాణంలో జాప్యం సహించను
చకచకా పనులు సాగి తీరాల్సిందే
అధికారులు, కాంట్రాక్ట్ సంస్థలకు ఆదేశం
అమరావతి చరిత్రలో అందరూ భాగస్వాములే
నిర్మాణ పనులపై సమీక్షలో సీఎం చంద్రబాబు

వర్షాకాలం ముందు పూర్తి చేయాల్సిన పనులపై అధికారులు తమ లక్ష్యాలను సీఎంకు వివరించారు. రాజధాని నిర్మాణాన్ని కేవలం కాంట్రాక్ట్ వర్క్‌గా చూడొద్దని.



అమరావతి: రాజధాని అమరావతి పనుల్లో జాప్యం చేస్తున్న కాంట్రాక్ట్ సంస్థల తీరుపై ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి నిర్మాణాలు పూర్తి చేసి తీరాల్సిందే అని ఆదేశాలు జారీ చేశారు. రాజధాని నిర్మాణ పనులపై సీఎం చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నిర్మాణాలు చేస్తున్న కాంట్రాక్టర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్లు, పలువురు అధికారులపై ఆయన సీరియస్ అయ్యారు. అలాగే రాజధాని అమరావతి నిర్మాణ ప్రాంతాల్లో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదాలపైనా సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. ఈ సందర్భంగా నిర్మాణ సంస్థల తీరును తప్పుపట్టారు. నిర్మాణ సామగ్రికి రక్షణ కల్పించే బాధ్యత కాంట్రాక్ట్ సంస్థలకు లేదా? అంటూ ఆయన ప్రశ్నించారు. కాంట్రాక్ట్ సంస్థల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వంపై విమర్శలు వస్తున్నాయని ఆగ్రహించారు. ఘటన తర్వాత కూడా కాంట్రాక్ట్ సంస్థలు, అధికారులు సరిగా స్పందించలేదని మండిపడ్డారు. రాజధాని నిర్మాణానికి ఇసుక, గ్రావెల్ సరఫరాలో ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆజ్ఞాపించారు. ఇసుక, గ్రావెల్ కొరతతో నిర్మాణ పనుల్లో జాప్యం జరగకూడదని సీఎం చంద్రబాబు చెప్పారు. అయితే, కృష్ణాజిల్లా అటవీ శాఖ అధికారుల వల్లే గ్రావెల్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని ముఖ్యమంత్రి దృష్టికి అధికారులు తీసుకెళ్లారు. అటవీ అధికారులతోనే అసలు సమస్య వస్తోందన్నారు. ఈ సందర్భంగా కృష్ణా జిల్లా అటవీశాఖ అధికారుల తీరుపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధానికి అవసరమైన ఇసుక, గ్రావెల్ గ్రీన్ ఛానెల్ ద్వారా వెళ్లాలని ఆదేశించారు. మెటీరియల్ సరఫరాలో ఎవరి ఒత్తిళ్లకూ లొంగొద్దని హుకుం జారీ చేశారు. ఎవరైనా ఇబ్బంది పెట్టేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి అంశాన్నీ వక్రీకరించేలా కొందరు రాజకీయాలు చేస్తున్నారని.. ఇలాంటి పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉండాలి కదా? అంటూ సున్నితంగా హెచ్చరించారు. రగరాని ఘటనలు జరిగితే వెంటనే అలర్ట్ చేయాల్సిన బాధ్యత లేదా? అంటూ కాంట్రాక్ట్ సంస్థలను చంద్రబాబు ప్రశ్నించారు. ప్రభుత్వంపై బురద జల్లేందుకు కొందరు సిద్ధంగా ఉన్నారన్నారు. నిర్మాణ సంస్థలు సమర్థులైన ప్రాజెక్ట్ మేనేజర్లను నియమించుకోవాలన్నారు. అలా చేయకుంటే ఆ ప్రభావం ప్రభుత్వంపై పడుతుందన్నారు సీఎం. ఇలాంటి నిర్లక్ష్యపు ధోరణిని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించమని సీఎం చంద్రబాబు వారికి తేల్చి చెప్పారు. ప్రస్తుతం రాజధాని నిర్మాణ స్థలంలో సుమారు 20 వేల మంది కార్మికులు, నిపుణులు పని చేస్తున్నారు. ప్రతి నిర్మాణ సంస్థ ఎంత మేరకు పనులు పూర్తి చేసింది, టార్గెట్లను ఎంతవరకు సాధించింది అనే విషయాలపై పనుల వారీగా ముఖ్యమంత్రి సమీక్ష చేశారు. కార్మికుల సంఖ్య, యంత్రాల వినియోగం వంటి అంశాలపై కూడా సమగ్ర చర్చ చేపట్టారు.



2లో..

## పౌష్టికాహారంగా మధ్యాహ్న భోజనం
షెడ్యూల్ ప్రకారం వంటకాలు
పెనమలూరు స్కూల్‌ను తనిఖీ చేసిన మంత్రి కొల్లు

రాష్ట్రంలో సుమారు 2500 పాఠశాలలకు మోడల్ కిచెన్లు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి ప్రకటించారు. ఈ పథకానికి మాత్రమే 2162 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు.



2లో..

## అమరావతికి ఆమోదించాక ఓర్వలేక మావిగన్ అంటూ వ్యాఖ్యలా

## గౌరు వారి వివాహ రిసెప్షన్
మా ఏకైక పుత్రుడు శ్రీ గౌరు జనార్ధన్ రెడ్డి మరియు సనాతని ల వివాహ సందర్భంగా ఏర్పాటు చేసిన వివాహ రిసెప్షన్ కు విచ్చేయుచున్న పాణ్యం మరియు నందికొట్కూర్ నియోజకవర్గాల ఆత్మీయులకు, అభిమానులకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు, క్రియాశీలక కార్యకర్తలకు, పాత్రికేయులకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా
ఇవే మా ఆత్మీయ ఆహ్వానం



రిసెప్షన్ తేది : 05-04-2026 ఆదివారం
స్థలం : రాగమయూరి రిసార్ట్స్, కర్నూలు
సమయం : మధ్యాహ్నం 12:00 గం॥ల నుండి
అందరూ ఆహ్వానితులే...

కార్యక్రమానికి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించి మమ్మానందింపజేయగలరని కోరుకుంటూ...
మీ శ్రీమతి గౌరు చరితారెడ్డి, ఎమ్మెల్యే, పాణ్యం,
శ్రీ గౌరు వెంకటరెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

## అమరావతికి ఆమోదించాక ఓర్వలేక మావిగన్ అంటూ వ్యాఖ్యలా

**ఇక జగన్ రాజకీయ జీవితం ముగిసినట్లే: భాను ప్రకాశ్**

తిరుపతి: వైసీపీని ఏపీ ప్రజలు ఛీదరించుకున్నారు.. ఓడిపోయిన తర్వాత రాష్ట్రంపై జగన్ ద్వేషం పెంచుకున్నారని టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఉభయసభల్లో అమరావతి బిల్లుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆమోదం తెలిపారని.. దాన్ని ఓర్వలేక జగన్ 'మావిగన్' అని వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌కు ఒకటే రాజధాని అది అమరావతి అని తేల్చిచెప్పారు. మళ్లీ జగన్ అధికారంలోకి వచ్చేది లేదు.. చూసేది లేదన్నారు. ఏపీలో వైసీపీ అధికారంలోకి వచ్చేది ఒక కల మాత్రమే అని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి ఒక కామెడీ యాక్టర్‌గా మిగిలిపోయారని.. ఆ వీడియోలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని తెలిపారు. మాజీ సీఎం అపరిచితుడిగా మారిపోయారంటూ వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత ఓ విధంగా.. ఓడిపోయిన తర్వాత మరో విధంగా ఉండే వ్యక్తి జగన్ అంటూ వ్యాఖ్యలు చేశారు. జగన్‌కు గెలుపు ఓటములు సర్వసాధారణమన్నారు. బంగారు పంటలు పండే భూములను రైతులు.. రాష్ట్ర ప్రజలకు అంకితం చేశారని తెలిపారు. అలాంటి రైతుల కళ్లల్లో కన్నీళ్లు పెట్టించి జైల్లో వేసి జగన్ రాక్షసానందం పొందారని విమర్శించారు. ఏపీని అభివృద్ధి ప్రదేశ్‌గా ఎన్డీఏ కూటమి ముందుకు తీసుకెళ్తోందని భాను ప్రకాశ్ వెల్లడించారు. ప్రజలు 2024లో ఓటు అనే గన్ ఆయుధంతో వైసీపీని పేల్చారు.. 164 సీట్లలో పిట్టలుగా లేచిపోయారని.. కేవలం 11 సీట్లు మాత్రం వచ్చాయని అన్నారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రజలు11 సీట్లు కూడా ఇచ్చే పరిస్థితి లేదని వ్యాఖ్యలు చేశారు. ఏపీ ప్రశాంత వాతావరణంలో ఉందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో శాంతిభద్రతలు బాగున్నాయని చెప్పుకొచ్చారు. జగన్ చేష్టలను ఏపీ ప్రజలు ఛీదరించుకుంటున్నారని భానుప్రకాశ్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో వెళ తోందన్నారు. 2019లో వైసీపీ ఏపీని అప్పుల ప్రదేశ్‌గా మార్చిందని భాను ప్రకాశ్ విరుచుకుపడ్డారు. జగన్, వైసీపీకి ఏపీ ప్రజలు విడాకులు ఇచ్చారన్నారు. అమరావతి రైతుల శాపం జగన్‌కు తగిలిందన్నారు. ఏపీలో వైసీపీ ఫ్యాన్ తిరగదని.. కామెడీతో జగన్ శేష జీవితం పూర్తవుతుందని అన్నారు. భూమన కరుణాకర్ రెడ్డికి చేతనైతే జగన్ చేతిలో భగవద్గీత పెట్టాలని సవాల్ విసిరారు. ఇంట్లో దేవాలయాల సెట్టు వేసుకుని.. కనీసం తీర్థం కూడా తీసుకోలేకుంటూ జగన్‌పై భాను ప్రకాశ్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.?

## పౌష్టికాహారంగా మధ్యాహ్న భోజనం

మచిలీపట్నం:మధ్యాహ్న భోజనంపై విద్యార్థులు చాలా సంతృప్తిగా ఉన్నారని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సన్న బియ్యంతో పౌష్టికాహారంపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులకు మంచి భోజనం అందిస్తున్నామని తెలిపారు. ఆకుకూరలు, పప్పు కూరలు ఏ రోజు ఏమి వడ్డించాలో ఓ షెడ్యూల్ ప్రకారం భోజనం అందిస్తున్నామని అన్నారు. ప్రతిరోజు భోజనంతో పాటు ఒక గుడ్డు కూడా విద్యార్థుల ఆరోగ్యం కోసం ఇస్తున్నామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వంలో దొడ్డు బియ్యం, రేషన్ బియ్యంతో భోజనం పెట్టి విద్యార్థుల ఆరోగ్యంతో ఆడుకున్నారని విమర్శించారు. పెనమలూరు ప్రాంతంలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలను సందర్శించిన మంత్రి విద్యార్థులతో మాట్లాడి టీచర్ల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గతంలో లావు బియ్యంతో భోజనం వడ్డించేవారని, ప్రస్తుతం సన్న బియ్యంతో మంచి భోజనం పెడుతున్నారని మంత్రికి విద్యార్థులు చెప్పారు. ఆ తర్వాత విద్యార్థులకు మంత్రి, ఎమ్మెల్యే స్వయంగా భోజనం వడ్డించి, వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం కింద విద్యార్థుల ఆరోగ్యమే ప్రధాన ఎజెండాగా భోజనాలు పెడుతున్నామని చెప్పారు. రాష్ట్రంలో సుమారు 2500 పాఠశాలలకు మోడల్ కిచెన్లు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి ప్రకటించారు. ఈ పథకానికి మాత్రమే 2162 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు ప్యూర్గి÷డ్ మంచినీరు కూడా అందిస్తున్నామని చెప్పారు. మంత్రి నారా లోకేశ్ మధ్యాహ్న భోజన పథకంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. ప్రతిపక్షాలు కావాలని కుట్రలు చేస్తున్నాయని మంత్రి ఆరోపించారు. పాఠశాలల్లో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లు నిర్వహించి విద్యార్థుల స్థితిగతులను తల్లిదండ్రులకు తెలిసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తమ ప్రభుత్వంలో మెగా డీఎస్సీతో ఖాళీగా ఉన్న పోస్టులన్నీ భర్తీ చేశామని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. విద్యాశాఖపై మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. గతంతో పోలిస్తే మధ్యాహ్న భోజనం చేసే విద్యార్థుల సంఖ్య 100 శాతం పెరిగిందని చెప్పారు. మంత్రి కొల్లు రవీంద్రతో కలిసి విద్యార్థులతో భోజనం చేయడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. నెలలో ఒక్కసారైనా ప్రజా ప్రతినిధులు పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ సూచించారు.

## ఎఐ వైపు ఐటీరంగం పరుగు

అమరావతి: ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) వైపు ఐటీ రంగం వేగంగా మారుతోందని ఆంధ్రప్రదేశ్ గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. దీనికి అనుగుణంగా మన మానవ వనరులకు తగిన శిక్షణ ఇవ్వడం చాలా అవసరమని మంత్రి అభిప్రాయపడ్డారు. అమరావతి రీజియన్‌లో ఏఐ సమ్మిట్‌ను మంత్రి కొల్లు రవీంద్ర ప్రారంభించారు. కృత్రిమ మేధపై అవగాహన పెంచేందుకు, భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనేందుకు ఏపీ ప్రభుత్వం, ఎస్‌టీపీఐ ఆధ్వర్యంలో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కెరీర్ పట్ల స్పష్టత, టెక్నాలజీకి అనుగుణంగా స్కిల్స్ పెంచుకోవడంపై దిశానిర్దేశం చేశారు. 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో వస్తున్న మార్పులు, భవిష్యత్ తరాలకు అందించాల్సిన శిక్షణపై వర్క్‌షాప్ నిర్వహించారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఆదేశాల మేరకు అమరావతి, విజయవాడలో ఈ నాలుగో సదస్సును నిర్వహిస్తున్నాం. గతంలో విశాఖపట్నంలో

రెండు సార్లు, కాకినాడలో ఒకసారి ఈ కార్యక్రమాలు జరిగాయి. 25 ఏళ్ల కిందట సీఎం చంద్రబాబు తీసుకున్న నిర్ణయాల వల్ల ఐటీ రంగంలో తెలుగువారు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు. హైదరాబాద్ ఒక మహానగరంగా అభివృద్ధి చెందింది. విశాఖపట్నంలో డేటా సెంటర్లు ఏర్పాటు కాబోతున్నాయి. ఇప్పటికే మూడు గిగావాట్ల డేటా సెంటర్స్ కోసం ఒప్పందాలు జరిగాయి. మరో 3 గిగావాట్లు పైప్‌లైన్‌లో ఉన్నాయి. క్వాంటమ్ కంప్యూటింగ్ ఇనిషియేటివ్‌ను అమరావతిలో ప్రారంభించడం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మరోస్థాయికి తీసుకెళ్తుంది. ?రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ లక్ష్యం. ఇప్పటికే రూ.13.5 లక్షల కోట్ల పెట్టుబడులు రాగా.. సుమారు రూ.6.5 లక్షల మందికి ఉపాధి లభించింది. ?ఉత్తరాంధ్రకి గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ వంటి సంస్థలు వచ్చాయి. రాయలసీమలోనూ ఎలక్ట్రానిక్, ఆటోమొబైల్ రంగాల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించింది. ?కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో నంబర్ వన్‌గా నిలబెట్టడమే మా లక్ష్యం' అని చెప్పారు.

# అమరావతిపై తీర్మానం శాశ్వతం కాదు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అమరావతి రాజధాని అంశంపై మరోసారి చర్చనీయాంశంగా మారేలా వైసీపీ నేత బొత్స సత్యనారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. అమరావతిపై

తీర్మానం చేసినంత మాత్రాన అది శాశ్వతం కాదని, అసలు నిర్మాణం పూర్తి కావడం ద్వారానే రాజధాని స్థిరపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అమరావతికి తాము వ్యతిరేకం కాదని, ఆ పేరుతో జరిగే అవినీతికి మాత్రమే వ్యతిరేకమని అన్నారు. అమరావతి మాకు ప్రయారిటీ కాదు. అది మాకు శాసన రాజధాని మాత్రమే. అలాంటప్పుడు మేమెందుకు రూ.లక్షా పదివేల కోట్లు ఖర్చు చేస్తాం? అమరావతి పనులు వేగంగా పూర్తి చేయాలి. సీఎం చంద్రబాబు అమరావతిని జాప్యం చేస్తే మేం ఇంకో ఆలోచన చేస్తాం అని బొత్స అన్నారు.రాష్ట్రంలో రైతులు, విద్యార్థులు, సామాన్య ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నప్పటికీ, అమరావతి అంశం చుట్టూనే ప్రభుత్వం, మీడియా తిరుగుతోందని బొత్స విమర్శించారు. ప్రజల అసలు సమస్యలను పక్కన పెట్టి ఒకే అంశంపై దృష్టి సారించడం దురదృష్టకరమని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు దాటిపోయినా పనులు ఎందుకు ముందుకు సాగడం లేదని ప్రశ్నించారు. ఇప్పటివరకు అమరావతిపై ఎంత ఖర్చు చేశారు, ఎంత ఫిజికల్‌గా పనులు జరిగాయి, ఎంత మొత్తాన్ని అడ్వాన్స్‌లుగా ఇచ్చారు అనే వివరాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు. అమరావతి నిర్మాణ వ్యయం మొదట లక్ష 16 వేల కోట్లుగా అంచనా వేయగా, ఇప్పుడు అది రెండు లక్షల కోట్లకు పెరిగిందని ఆయన చెప్పారు. నిర్మాణ వ్యయాల్లో భారీ పెరుగుదలపై కూడా స్పష్టత ఇవ్వాలని కోరారు. అలాగే అమరావతిలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, న్యాయమూర్తులు, ప్రభుత్వ ఉద్యోగుల కోసం నిర్మించిన భవనాలను పూర్తి చేసి ఎందుకు కేటాయింపులు చేయలేదని ప్రశ్నించారు. ప్రత్యేక హోదా అంశాన్ని కూడా ప్రస్తావిస్తూ, పార్లమెంట్‌లో అమరావతిపై చూపిన శ్రద్ధను ప్రత్యేక హోదా సాధనపై ఎందుకు చూపలేదని ప్రశ్నించారు బొత్స. ప్రత్యేక హోదా వస్తే ముంబై స్థాయి నగరాలు, అనేక అభివృద్ధి కేంద్రాలు రాష్ట్రంలో ఏర్పడే అవకాశముందని అన్నారు. అమరావతిని ఆపేయాలని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎక్కడా చెప్పలేదని స్పష్టం చేసిన బొత్స, ప్రభుత్వం ముందుగా నిర్మాణ పనులను పూర్తి చేసి తరువాతే ప్రకటనలు చేయాలని సూచించారు. కేవలం పేర్లు పెట్టడం లేదా ప్రకటనలు చేయడం ద్వారా అభివృద్ధి సాధ్యం కాదని విమర్శించారు. మొత్తంగా అమరావతి అంశంలో రాజకీయ విమర్శలు ముదురుతున్న నేపథ్యంలో, బొత్స సత్యనారాయణ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు దారి తీసే అవకాశముంది.

# దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదు

**సీట్లు కోల్పోతామన్న వాదనలో అర్థం లేదు**

**కేరళ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ**



తిరువనంతపురం: జనాభా నియంత్రణతో దక్షిణాది రాష్ట్రాలు లోక్‌సభ స్థానాలు కోల్పోతాయంటూ చేస్తున్న వాదనల్లో నిజం లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. కొందరు కావాలనే ఈ వాదనను తెరపైకి తెచ్చారని అన్నారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయెన్స్ అధికారంలోకి వస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఎల్డీఎఫ్ ఉద్వాసనకు కౌంట్‌డౌన్ మొదలైందని చెప్పారు. తిరువళ్లలో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోదీ మాట్లాడుతూ, కేరళ అభివృద్ధిపై కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కూటమి ఎన్నడూ దృష్టి పెట్టలేదని, 2004-2014 మధ్య కేరళ అభివృద్ధికి అప్పటి కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం కేటాయించిన మొత్తం కంటే తమ ప్రభుత్వం ఎక్కువ కేటాయించిందని చెప్పారు. 'ఇంతకుముందు కూడా ఇక్కడకు వచ్చాను. కానీ ఈసారి అన్నివైపుల నుంచి మార్పు కోరుతున్న బలమైన సంకేతాలు కనిపిస్తున్నాయి. కేరళలో అతిపెద్ద మార్పు రాబోతోంది. తొలిసారి బీజేపీ-ఎన్డీయే ప్రభుత్వం కేరళలో అధికారంలోకి రాబోతోంది' అని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఎల్డీఎఫ్-యూడీఎఫ్ ప్రభుత్వాలు ఎప్పుడూ ఈ ప్రాంతం గురించి పట్టించుకోలేదని, రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని, చాలా ఏళ్లుగా ఒక్క ప్రధాన బ్రిడ్జి కూడా నిర్మించ లేదని, మెడికల్ కాలేజీ పరిస్థితి దయనీయంగా ఉందని విమర్శించారు. కనీస మౌలిక సదుపాయాలు లేకుండా జీవన ప్రమాణాలు ఏ స్థాయిలో ఉంటాయనేది ఎవరైనా ఊహించవచ్చని అన్నారు. ఎన్డీయే విధానాలతో ప్రతి ఒక్క వర్గానికి, ముఖ్యంగా మహిళలు ఎంతో లబ్ది పొందుతున్నారని ప్రధాని అన్నారు. వలస కార్మికులకు ఉద్యోగాలు కల్పన కేరళలో అతిపెద్ద సమస్యగా ఉందని, బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని సమస్యలను పరిష్కరిస్తామని, ఇది మోదీ ఇచ్చే హామీ అని ప్రధాని భరోసా ఇచ్చారు. ఈశాన్య రాష్ట్రాలు, గోవా తరహాలోనే కేరళను అభివృద్ధి చేస్తామని అన్నారు. శబరి రైల్వే ప్రాజెక్టు నిలిచిపోవడానికి ఎల్‌డీఎఫ్ కారణమని విమర్శించారు. బీజేపీ డబుల్ ఇంజన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని అడ్డంకులూ తొలగిపోతాయని భరోసా ఇచ్చారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే ఈశాన్య రాష్ట్రాల్లో మాదిరిగా అభివృద్ధి ప్రాజెక్టులు చేపడతామన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతల తీరుపై మండిపడ్డ ఆయన.. పశ్చిమాసియా అంశంపై భయాన్ని సృష్టించే వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. కేరళలో శబరిమల రైల్వే ప్రాజెక్టు కొత్త అవకాశాలను తీసుకురాగలదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇది శబరిమలకు ప్రత్యక్ష అనుసంధానాన్ని మెరుగుపరుస్తుందని.. స్థానిక వ్యాపారాలకు కొత్త ఊపునిస్తుందని చెప్పారు. యువతకు కొత్త ఉపాధి మార్గాలను తెరుస్తుందని వివరించారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును అసంపూర్తిగా వదిలేసిందని విమర్శించారు. భాజపా డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇలాంటి అడ్డంకులన్నీ తొలగిపోతాయన్నారు.కాగా, కేరళ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 9న ఒకే విడతలో జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# బాసర మాస్టర్ ప్లాన్‌కు సీఎం రేవంత్ ఓకే



హైదరాబాద్: బాసర ఆలయ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించింది. సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 6న బాసర సరస్వతి ఆలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. సుమారు రూ.225 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించి సమగ్ర మాస్టర్ ప్లాన్ ఇప్పటికే సిద్ధం కాగా, ఆలయాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని సీఎం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రహదారులు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఆలయ పరిసరాల్లో పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ఈవీ వాహనాలనే అనుమతించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలని స్పష్టం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో ఆలయ పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నియంత్రణలు ఉండాలని సీఎం పేర్కొన్నారు. భక్తులకు సౌకర్యాలు కల్పిస్తూ, ఆలయాన్ని అభివృద్ధి చేసే దిశగా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశంచేశారు. బాసర ఆలయ అభివృద్ధిపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను సీఎంకు అధికారులు వివరించారు. మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు సూచనలు చేశారు సీఎం. ఆలయ అభివృద్ధి అద్భుతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భక్తుల విశ్వాసాలను గౌరవిస్తూ, శాస్త్ర ప్రకారం ఆలయ అభివృద్ధి ఉండాలని సూచించారు. భవిష్యత్తు అవసరాలను, రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రోడ్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలయ పరిసరాల్లో ఈవీ వాహనాలను మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా నిబంధనలు కఠినతరం చేయాలని ఆదేశించారు. తిరుమల తరహాలో అన్ని ఆలయాల పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నిబంధనలు ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సమావేశానికి మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ నెల 6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. రూ.225 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు.

## కెసిఆర్ క్యాంప్ కార్యాలయంపై దాడి

హైదరాబాద్: ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ గూండాల దాడిని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు తీవ్రంగా ఖండించారు. ఇది ముమ్మాటికీ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో జరిగిన దాడి అని, ప్రజాస్వామ్యం పై సీఎం చేయించిన దాడి అని ఆరోపించారు. పట్టపగలు అధికార మదంతో విర్రవీగుతూ సోయి మరచి వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నాయకుల తీరు బీహార్ గ్యాంగ్‌ను తలపిస్తోందని మండిపడ్డారు.ఏకంగా ప్రజా ప్రతినిధుల క్యాంపు కార్యాలయాల పైనే ముప్పేట దాడులు చేస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నట్లా లేనట్లా?. కాంగ్రెస్ పాలనలో ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాలు, మీడియాపై దాడులు నిత్యకృత్యం కావడం సిగ్గుచేటని అన్నారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం కాంగ్రెస్ పార్టీకి ప్రైవేట్ సైన్యంలా మారిపోయారా? ఎందుకు అడ్డుకోవడం లేదంటూ ప్రశ్నించారు. ఒకవైపు ' హేట్ స్పీచ్ బిల్ ' పేరుతో ప్రజలు, ప్రతిపక్షాల నోళ్లు మూయిస్తూ, మరోవైపు కాంగ్రెస్ గూండాలతో దాడులు చేయించడమేనా మీ ప్రజా పాలన? అంటూ నిలదీశారు. ఇందిరమ్మ రాజ్యమని చెబుతూ గూండా రాజ్యం అమలు చేస్తారా? అని అన్నారు . సీఎం, మంత్రులు ఇతర రాష్ట్రాల్లో పొలిటికల్ టూర్లు చేస్తూ పాలనను గాలికి వదిలేసారని విమర్శించారు. ముఖ్యమంత్రి, మంత్రులు ఇతర రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో ఉంటే, ఇక్కడ పాలనను ఎవరు చూస్తారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కార్యాలయాలపై దాడులు చేయాలని సందేశాలు ఇచ్చారా? కాంగ్రెస్ నాయకులకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చారా? అంటూ అనుమానం వ్యక్తం చేశారు.

## తెలంగాణ సంపద కొల్లగొడుతున్న రేవంత్

వరంగల్: తెలంగాణ ప్రజల సంపదను రేవంత్ రెడ్డి కొల్లగొడుతున్నారని ఈటల రాజేందర్ ఆరోపణలు గుప్పించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల కోసం రాష్ట్ర ప్రజల సంపదను తరలిస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆరు గ్యారెంటీలు, ఫీజురీయింబర్స్‌మెంట్ సహా పలు అంశాలపై సీఎంకు ప్రశ్నలు సంధించారు. తెలంగాణ ఎన్నికల వేళ ఆరు గ్యారంటీలు- 66 హామీల పేరుతో ప్రజలను ఆయన మోసం చేశారని ఎంపీ ఈటల ఆగ్రహించారు. రాష్ట్ర ప్రజానీకం గంపెడు ఆశలతో కాంగ్రెస్‌కు అధికారం కట్టబెడితే.. చట్ట సభల్లో ప్రజా సమస్యలు చర్చకు రాకుండా వ్యక్తిగత దూషణలతో కాలం వృథా చేశారని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 నుంచి ఫీజురీయింబర్స్‌మెంట్ ఇవ్వలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర ఏళ్లలో రూ.600 కోట్లు మాత్రమే విడుదల చేసిందని ధ్వజమెత్తారు. పేద విద్యార్థుల జీవితాలతో రేవంత్ రెడ్డి సర్కార్ చెలగాటం ఆడుతోందని ఆగ్రహించారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల అమలు ఎలా సాధ్యమవుతుందని ఎన్నికల వేళ అగినప్పుడు.. తాను చేసి చూపిస్తానని రేవంత్ ప్రగల్భాలు

పలికారని చెప్పారు. ఇప్పుడు హామీలు అమలు చేయకుండానే చేసినట్లు చెప్పుకుంటున్నారని విమర్శించారు.

# బెడిసికొట్టిన మందుబాబుల ప్లాన్

**వాట్సాప్ గ్రూప్‌తో తనిఖీలపై ముందే హెచ్చరికలు**

**ట్రాఫిక్ ఎస్ఐ ఎంటర్‌తో దొరికిపోయిన మోసం**

పెద్దపల్లి: డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల నుంచి తప్పించుకునేందుకు మందుబాబులు వేసిన ఒక మాస్టర్ ఎ÷-లాన్ డైరెక్టుగా పోలీసులకే దొరికిపోయింది. పోలీసులు ఎక్కడెక్కడ చెకింగ్ చేస్తున్నారో ముందే సమాచారం తెలుసుకునేందుకు వారు ఏకంగా ఒక వాట్సాప్ గ్రూప్‌ను క్రియేట్ చేశారు. అయితే, ఆ గ్రూప్‌లోకి నేరుగా ట్రాఫిక్ ఎస్ఐ ఎంట్రీ ఇవ్వడంతో మందుబాబుల గుండెల్లో రైళ్లు పరిగెత్తాయి. గోదావరిఖని ప్రాంతంలో కొంతమంది మందుబాబులు కలిసి 'పోలీస్ మామల స్క్వాడ్' పేరుతో ఒక వాట్సాప్ గ్రూప్‌ను ప్రారంభించారు. కేవలం ఇద్దరితో మొదలైన ఈ గ్రూప్, చూస్తూనే వేల మంది సభ్యులకు చేరుకుంది. ఈ గ్రూప్ ప్రధాన ఉద్దేశ్యం ఏమిటంటే.. పట్టణంలో ఎక్కడైనా పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేస్తుంటే, వెంటనే ఆ లొకేషన్ వివరాలను గ్రూప్‌లో షేర్ చేయడం. దీనివల్ల మందుబాబులు ఆ మార్గాల్లో వెళ్లకుండా ప్రత్యామ్నాయ దారులను వెతుక్కుని పోలీసుల కళ్లు గప్పేవారు. ఇటీవల వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఒక వ్యక్తి పోలీసులకు పట్టుబడ్డాడు. అతని సెల్ ఫోన్ తనిఖీ చేయగా ఈ వింత వాట్సాప్ గ్రూప్ వ్యవహారం బయటపడింది. ఆ గ్రూప్‌లోని మెసేజ్‌లను చూసిన స్థానిక ట్రాఫిక్ ఎస్ఐ, వెంటనే అందులో ఒక సెల్ఫీ వీడియోను పోస్ట్ చేశారు. 'అరేయ్ మామ.. నేను ట్రాఫిక్ ఎస్ఐని రా మామ.. నా మీదే గ్రూప్ పెడతారా?' అంటూ గట్టి వార్నింగ్ ఇచ్చారు. 'నేను గోదావరిఖని మున్సిపల్ చౌరస్తాలో చెకింగ్ చేస్తున్నాను, దమ్ముంటే రండిరా మామ చూసుకుందాం' అని సవాల్ విసిరారు.ఆ వీడియోను చూసిన మందుబాబులు ఒక్కసారిగా హడలిపోయారు. వెంటనే గ్రూప్ నుండి లెఫ్ట్ అవ్వడం ప్రారంభించారు. అయితే ఎస్ఐ మాత్రం తగ్గేదేలే అన్నట్లుగా.. 'ఎవరూ వెళ్ళిపోకండి, మీ అందరి నెంబర్లు సేవ్ చేసుకున్నాను, ఫోటోలు కూడా తీశాను. మీ అందరికీ త్వరలోనే ఒక స్పెషల్ అవేర్నెస్ ప్రోగ్రామ్ పెడతాను, అందరూ రండి' అని అదిరిపోయే కౌంటర్ ఇచ్చారు. మందుబాబుల 'స్మార్ట్ ప్లాన్' పోలీసుల చేతికి చిక్కడంతో ఇప్పుడు గోదావరిఖనిలో ఈ వార్త చర్చనీయాంశంగా మారింది. పోలీసులు సాంకేతికతను వాడుకుని మరీ మందుబాబుల ఆట కట్టించడంతో, ఇప్పుడు ఆ గ్రూప్‌లో ఉన్న సభ్యులంతా పోలీసులకు ఎక్కడ దొరికిపోతామో అని బిక్కుబిక్కుమంటున్నారు.

# అమరావతి పేరుతో ప్రజలపై భారం

అమరావతి:అమరావతిపై ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారంటూ వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. చంద్రబాబు పదేపదే చెప్పిన అబద్దాలే చెబుతున్నారని విమర్శించారు. అమరావతి రాజధాని అంశంపై తాడేపల్లిలో సజ్జల రామకృష్ణారెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. 'వికేంద్రీకరణను మూడు ముక్కలాట అని ఎగతాళి చేశారు. ఇన్నాళ్లు అమరావతికి చట్టబద్ధత లేదా? ఇప్పటికే రాష్ట్రంపై చంద్రబాబు మోయలేని భారం మోపారు. అమరావతిని పూనకం వచ్చినట్లు రీస్టార్ట్ చేశారు. రాజధానిని పేకముక్కలతో పోల్చి వెటకారాలాడారు. ప్రజలపై భారంలేని గ్రోత్ ఇంజిన్ కావాలన్నది జగన్ ప్రతిపాదన. రాజధాని గురించి తొలుత ఆలోచన చేసినప్పుడు ప్రభుత్వ భూమి 30వేల ఎకరాలు ఉండాలన్నారు. సామాన్యులకు, మధ్యతరగతి ప్రజలకు, రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చేవారికి అందుబాటులో ఉండాలన్నది అప్పుడు ఆయన ఆలోచన. దీనికోసం చేసే ప్రయత్నం ప్రభుత్వం మీద బరువు కాకూడదన్నది జగన్ ఆలోచన. దాన్ని దృష్టిలో పెట్టుకునే 30 వేల ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నచోట రాజధాని పెట్టమన్నారు. చంద్రబాబు 2019లో దిగిపోయే నాటికి రాజధాని ప్రాంతంలో దారుణమైన దోపిడీ, అవినీతి జరిగింది' అన్నారు. మా ప్రభుత్వంలో ఆ వ్యవహారాలన్నీ వెలుగులోకి వచ్చాయి. ఏ అవకాశం వచ్చినా దోపిడీ చేయడం అన్నది చంద్రబాబుకు అలవాటు. ఎన్ని విధాల పిండుకుని సంపాదించాలో చంద్రబాబుకు తెలుసు. అవసరంలేని, ఎక్కడాలేని రేట్లు పెట్టి, అందమైన పేర్లతో కాంట్రాక్టులు ఇచ్చి, దోపిడీ చేస్తున్నారు. మోటారు పెట్టి నీటిని తోడినట్టు, ప్రజల సొమ్మును రాజధాని పేరుమీద లాగేస్తున్నారు' అని అన్నారు. ఏపీలో చంద్రబాబు పట్టించుకోని సిటీలు ఎన్నో ఉన్నాయి. పార్లమెంట్ సాక్షిగా రేణుకా చౌదరి కమ్మరావతి అన్నారు. అమరావతిపై కుల

ముద్ర వేయబోయారు. రేణుకాచౌదరి వ్యాఖ్యలను టీడీపీ ఎంపీలు ఎందుకు ఖండించలేదు. రేణుకా చౌదరి అన్న మాటలకు నారా లోకేష్ చప్పట్లు కొట్టారు. రాజధాని నిర్మాణ ఖర్చు ప్రజల మీద పడకూడదన్నదే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచన. రాజధాని ప్రాంతంలో చంద్రబాబు సొంత ఇల్లు కట్టుకోలేదు. వైఎస్ జగన్ ఇల్లు, పార్టీ కేంద్ర కార్యాలయం ఇక్కడే కట్టుకున్నారు' అని సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పారు. చంద్రబాబు అండ్ కో దోపిడీ కోసమే అమరావతిని వాడుకుంటున్నాని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. 'మేము అమరావతిపై కులముద్ర వేయలేదు. రూ.2 లక్షల కోట్ల అప్పులతో సాధ్యంకాని అమరావతిపై... సంబరాలు చేయాలని ఇతర ప్రాంతాలకు చెప్పడం అన్యాయం. అమరావతి సంబరాల పిలుపును ప్రజలు తిరస్కరించారు. అధికారులకు, ఉద్యోగులకు ఆదేశాలు ఇచ్చినా పట్టించుకోలేదు.మట్టి, నీళ్లు ఇచ్చి నెత్తిమీద చేయిపెట్టారని ప్రధాని మోదీని చంద్రబాబే అన్నారు. అమరావతికి కులం రంగును పులిమింది చంద్రబాబే. అమరావతిలో అవినీతిని మేం ప్రశ్నిస్తున్నాం. నేలమీద నిలబడి ఆలోచించాలని జగన్ సలహా ఇచ్చారు. అది చేయకుండా ఎదురుదాడి చేస్తున్నారు. పార్లమెంటు అధికారాలు, చట్టాల తయారీ మీద చంద్రబాబువి అవగాహనలేని మాటలు. ఇన్నాళ్లు ముఖ్యమంత్రిగా ఆయన ఎలా పనిచేశారో కూడా అర్థం కావడంలేదు' అని చెప్పారు. అమరావతి బాండ్లను తన ఘనతగా చంద్రబాబు చెప్పుకోవడం సిగ్గుచేటని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. 'అప్పట్లో 8 శాతం వడ్డీకి రుణాలు వస్తుంటే, చంద్రబాబు 10.3 శాతం వడ్డీకి తెచ్చారు. దీన్ని కూడా ఘనంగా చెప్పుకోవడానికి సిగ్గుచేటు కాదా? అప్పు భరించేది, చెల్లించాల్సింది ప్రజలే. అమరావతి ప్రజలు కూడా ఈ అప్పులు భారాన్ని మోయాలి. అమరావతి ఇప్పట్లో కాదని చంద్రబాబే చెప్తున్నారు. 2043 అని చెప్తున్నారంటే దాని అర్థం అదే. అప్పటి వరకూ అమరావతి పేరుతో దోపిడీ చేయాలన్నది చంద్రబాబు ఎ÷-లాన్. తన అవినీతిని అందమైన కథల ద్వారా ప్రజలకు కన్వెన్స్ చేయాలనుకుంటున్నారు.తన దోపిడీ, అవినీతి కోసమే అమరావతిని చంద్రబాబుగా రాజధానిగా ఎంపిక చేసుకున్నారు. ఎన్ని కాంట్రాక్టులు అయితే, అంత డబ్బు సంపాదించవచ్చన్నది చంద్రబాబు ఆలోచన. చంద్రబాబు అబద్ధాలకు ఆణిముత్యం. చంద్రబాబు చెప్తున్నదానికీ, జగన్ చెప్తున్నదానికీ మధ్య వ్యత్యాసాన్ని, నిజానిజాలపై ప్రజలు ఆలోచన చేయాలి. జగన్ చెప్పిన దాంట్లో వాస్తవికతను కనిపిస్తుంది. చంద్రబాబు ప్రణాళికతో అసలు రాజధాని వస్తుందా?' అని ప్రశ్నించారు. ఉద్యోగాలు ఇచ్చే నగరం, సజీవనగరంగా, అప్పుల భారం లేని విధంగా, సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టుగా అమరావతి ఎప్పుడు మారుతుంది? ఈ తరహా నగరం ఇప్పుడు కాదని చంద్రబాబే చెప్తున్నారు. ప్రభుత్వం చేసే అప్పుల ద్వారా రాజధాని కడితే ప్రభుత్వానికి ట్యాక్స్‌లు వస్తాయని అసంబద్ధమైన వాదనలు చేస్తున్నారు. అప్పుల ద్వారా నిర్మాణాలు, పైగా కంపెనీలకు జీఎస్టీ రాయితీలు. రూపాయి ఖర్చు చేసి, 10 పైసలు ఆదాయాన్ని, ఆదాయం అంటారా? అని అన్నారు. ఆ పది పైసలు కూడా కాంట్రాక్టర్లకు రాయితీలకు పోతుంది. అసలు చంద్రబాబు ఏ ఎకనామిక్స్ చదివాడో అర్థం కావడంలేదు. ఇంతచేసి చంద్రబాబు కట్టేది 7 బిల్డింగులు.

## గంగా జాతర లో పాల్గొన్న ఎమ్మెల్సీ రమేష్ యాదవ్

**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**



వైయస్సార్ కడప జిల్లా, ఖాజీపేట మండలం, మిడుతూరు గ్రామంలో గంగమ్మ తల్లి గుడి ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, శనివారం జరిగిన గంగ జాతర లో భాగంగా జరిగిన ఎద్దుల పోటీలలో పాల్గొన్న వైయస్సార్సీపీ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మరియు ఎమ్మెల్సీ శ్రీ ఆర్. రమేష్ యాదవ్ గారు... స్థానిక ప్రజలతో పాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## హుస్సేనయ్యాదర్గా లో ఎంఎల్ఏ పూజలు

**కడప బ్యూరో (మైదుకూరు) ఉదయం ప్రతినిధి**



మైదుకూరు ఎమ్మెల్యే శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ గారు హుస్సేనయ్య దర్గా వద్దకు విచ్చేసి ప్రజల శ్రేయస్సు కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే గారు యెద్దుల బండ లాగుడు పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎమ్మెల్యే గారిని శాలువా మరియు పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

## పన్ను వసూలులో నగరపాలక / మున్సిపల్ అధికారులు లక్షలు బకాయిలు ఉన్న సంపన్న వర్గాల జోలికి పోకుండా సామాన్యులను పీడించి వసూలు

**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**




పన్ను వసూలులో నగరపాలక మరియు మున్సిపాలిటీ అధికారులు లక్షల బకాయిలు ఉన్న సంపన్నుల జోలికి పోకుండా సామాన్యులను పీడించి వసూలు చేయడంపై, వసువులైన జనరల్ ఫండ్ ను జనం కోసం ఖర్చు పెట్టకుండా అధికార పార్టీ నేతల ఆదాయ వనరుగా వాడుకోవడాన్ని నిరసిస్తూ ఈనెల 7న అఖిలపక్ష పార్టీలో ప్రజా సంఘాలు తలపెట్టిన జిల్లా వ్యాప్త ఆందోళనలో భాగంగా అన్ని మున్సిపల్ నగరపాలక సంస్థ కార్యాలయాల వద్ద ఆందోళన జయప్రదం చేయాలి అని శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పిలుపునిచ్చారు. రాయలసీమ ద్రోహి చంద్రబాబు: అమరావతి శాశ్వత రాజధాని అంటూ పార్లమెంటులో చట్టం చేయించిన చంద్రబాబు రాయలసీమకు రావలసిన నిధులు నికరజలాలు ప్రత్యేక ప్యాకేజీ కడప ఉక్కు పరిశ్రమ విద్య వైద్య సంస్థల ఏర్పాటు కరువు వలసలు ఆత్మహత్యలు విముక్తికి శాశ్విత పరిష్కారానికి సంబంధించిన అంశాలను పూర్తిగా విస్మరించి, రాయలసీమ ఎత్తిపోతల పథకం పై మరణ శాసనం చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రాయలసీమ హక్కులు కాపాడాల్సిన చంద్రబాబు ప్రభుత్వం ఎగోభద్ర కు జాతీయ హోదా, బచావత్ ట్రిబ్యునల్ కేటాయింపుల పై పున సమీక్ష, రాయలసీమ నోట్లో మట్టి కొట్టిన బ్రిజేష్ కుమార్ ట్రిబనల్ తీర్పును సమర్థించిన బిజెపి రాయలసీమ వ్యతిరేక చర్యలకు పాల్పడితే పల్లెత్తు మాట మాట్లాడలేని చేతగాని అసమర్థ ప్రభుత్వం చంద్రబాబుది అని విమర్శించారు. హక్కులు అవకాశాలు అడగాల్సిన ప్రజాప్రతినిధులు ల్యాండు శాండో మైన్ వైన్ మాఫియా ను పెంచి పోషిస్తూ ఇవి కాక ఇసుకలో వచ్చే ఆదాయము, డీకేటి మాఫియా ద్వారా వచ్చే ఆదాయము. అక్రమ నియామకాల ద్వారా వచ్చే ఆదాయం, అధికారులకు టార్గెట్లు ఇచ్చి వసూలు చేయని వారిని బదిలీలకు పాల్పడడం అధికారం ఆదాయ వనరుగా మార్చుకుంటున్నారని వారి ఆరోపించారు. ప్రజా వ్యతిరేక చర్యలుకు పాల్పడుతున్న పాలక ప్రభుత్వంపై సమరశీల పోరాటాలకు సమాయత్తం కావాలని వారు పిలుపునిచ్చారు. ఏప్రిల్ 9న పోరుమామిళ్లలో జరుగు కామ్రేడ్ జి అబ్దుల్ ఖాదర్ సంస్కరణ సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జి ఈశ్వరయ్య హాజరవుతున్నారు అన్నారుసమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి వేణుగోపాల్ కేసి బాదుల్లా యు మద్దిలేటి లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లి గుడి నిర్మాణానికి భూమి పూజ

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



వైయస్ఆర్ జిల్లా, బి. మఠం మండలం, రేకలకుంట గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ రాణిబావి గంగమ్మ తల్లి దేవస్థానం పునర్నిర్మాణం లో భాగంగా స్లాబ్ నిర్మాణము నకు భూమి పూజ చేసిన వైఎస్ఆర్సీపీ బిసి సెల్ రాష్ట్ర అధ్యక్షులు మరియు శాసనమండలి సభ్యులు శ్రీ ఆర్. రమేష్ యాదవ్ ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలతో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

## శనీశ్వరాలయంలో మఠాధిపతి దంపతులు



**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**

శనివారం ఉదయం కర్ణాటక రాష్ట్రం పావుగడ శనేశ్వరాలయం కమిటీ వారి ఆహ్వానం మేరకు శనేశ్వర ఆలయాన్ని దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు మరియు అభిషేక కార్యక్రమాలలో పాల్గొన్న శ్రీ వీరబ్రహ్మ క్షేత్రం (కందిమల్లాయపల్లె ) సంస్థానం జగద్గురు శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మఠం పూజ్య మఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ వీర ధర్మజ వేంకటాద్రి స్వాములవారు వారి ధర్మపత్ని శ్రీమతి ఉమాదేవి అమ్మగారు అనంతరం పావుగడ శనేశ్వరం ఆలయ కమిటీ వారు మఠాధిపతి దంపతులను సన్మానించడం జరిగినది.

## టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు వ్యవహారశైలిపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది.

**నంద్యాల ఏప్రిల్ 4 :- ఉదయం న్యూస్ ప్రతినిధి**



తిరుమల శ్రీవారి పవిత్రతను దెబ్బతీసే విధంగా అశ్లీల, అసభ్యకర చర్యలకు పాల్పడుతున్న బి.ఆర్. నాయుడును వెంటనే పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ, నంద్యాల పట్టణంలోని గుడిపాడి గడ్డ ప్రాంతంలో ఉన్న శ్రీవెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో వైసీపీ నేతలు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇసాక్ బాష మాట్లాడుతూ, “శ్రీవారి పవిత్రతను కాపాడాల్సిన అత్యున్నత బాధ్యతలో ఉండి, అశ్లీల కార్యక్రమాలకు పాల్పడటం అత్యంత సిగ్గుచేటు. ఇది కేవలం ఒక వ్యక్తి తప్పిదం మాత్రమే కాదు --- టీటీడీ ప్రతిష్ఠకు మచ్చ” అని తీవ్రంగా విమర్శించారు. బి.ఆర్. నాయుడు వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా విభాగం సెక్రెటరీ శశికళ రెడ్డి, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి నంద్యాల వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దల్ మిల్ అమీర్,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మాబునిషా,వైసీపీ జిల్లా మేధావుల సంఘం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, నంద్యాల జిల్లా వైసిపి అధికార ప్రతినిధి అనిల్ అమృత రాజ్, నంద్యాల జిల్లామున్సిపల్ వింగ్ అధ్యక్షుడు టైలర్ శివ, వైసీపీ జిల్లా కార్యదర్శులు దేవ నగర్ బాషా, శివనాగిరెడ్డి, నంద్యాల అసెంబ్లీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు రామచంద్రుడు, మాజీ కౌన్సిలర్స్ దండే బొజ్జయ్య, పడకండ్ల సుబ్రమణ్యం,పున్న శేషయ్య, లక్ష్మీనారాయణ,శాదిక్ బాషా, చింపింగ్, ఆరిఫ్ నాయక్, బాసిద్, చంద్రశేఖర్ రెడ్డి, మేష చంద్రశేఖర్, కలాం భాష, మునయ్య, నంద్యాల అసెంబ్లీ దూదేకుల సంఘం అధ్యక్షురాలు హుస్సేనమ్మ, వైసిపి నాయకులు దండే సుధాకర్, కిరణ్ కుమార్, గన్ని కరీం, అశోక్ రెడ్డి, నిరవాటి రవి నాగరాజు, శంకర్ నాయక్, మధు గౌడ్ మరియు వైసీపీ నాయకులు ముఖ్య నేతలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజన మహిళా ఉద్యోగిని వేధించిన వారిపై చర్యలు తీసుకోవాలి.

**ఎస్ టి ఎట్రాసిటి కేసు నమోదు చెయ్యాలి**

**ఉదయం న్యూస్ పాడేరు అల్లూరి జిల్లా**



అనకాపల్లి జిల్లా దేవరపల్లి మండలంలో దేవరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని గర్సింగి సచివాలయం లో పనిచేస్తున్న ఆరోగ్య కార్యకర్త గుజేలి రాజ్యలక్ష్మిని అక్కడే పని చేస్తున్నా హెల్త్ సూపర్వైజర్ పుష్ప రాజు అనే ఉద్యోగి కులం పేరుతో దూషిస్తూ మానసికంగా, శారీరకంగా, వేధించడంతో తట్టుకోలేని రాజ్యలక్ష్మి నిన్న రాత్రి అందరు నిద్రపోయారని అనుకోని 10 గంటల సమయం లో ఆత్మహత్య ప్రయత్నం చేసింది. వెంటనే గ్రహించిన ఆమె భర్త మరియు కుటుంబం సభ్యులు హుటాహుటిన ఆమెను పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించడం జరిగింది.
విషయం తెలుసుకున్న యూనియన్ నాయకులు కూడా రాధాకృష్ణ, లింగేరి సుందర్ రావు, శెట్టి నాగరాజు ఆమెను పరమార్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె తన గోడును సంఘాల వారితో చెప్పుకుంటూ నేను పనిచేస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ సూపర్వైజర్ గా పనిచేస్తున్న పుష్పరాజు అనే వ్యక్తి నన్ను వేధింపులకు గురిచేస్తున్నాడని, అసభ్యకరంగా మాట్లాడటం, అసభ్యకరంగా ప్రవర్తించడం బూతు మాటలు ఆడడం, గట్టిగా మాట్లాడితే కొండ దానివి నీకెందుకు ఇక్కడ ఉద్యోగం మీ ఇంటిలో వెళ్లి నువ్వు పని చేసుకుని బ్రతుకు మీ ఎస్టీ కొండ వాళ్లకు ఉద్యోగాలు అవసరం లేదు, మీరు ఉద్యోగాలు చేయలేరు అంటూ తీవ్రమైన పదజాలంతో తోటి ఉద్యోగుల ఎదుట పలుమార్లు అవమానించడం జరిగిందని ఆమె చెప్పింది. ఈ విషయం వైద్యాధికారులకు తెలియజేసిన అతని యొక్క ప్రవర్తనతో భయపడి ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని, నేను లోకల్ నాకు ఎవరు ఏం చేయలేరు అని అందర్నీ భయపెడుతుంటాడని, అందుకే నాకు అతనివలన హాని ఉందనే భయం, న్యాయం జరగదనే అభిప్రాయనికి వచ్చింది ఆత్మ హత్యకు నాకు నేనుగానే చేసుకున్నానని, బ్రతకాలనీ నాకు లేదని ఆమె నాయకుల ఎదుట బోరున విలపించింది. నాకు న్యాయం జరిగేలాగా, అతనిపై కఠిన చర్యలు తీసుకునే లాగా సహాయం చేయాలని ఆమె నాయకులను విజ్ఞప్తి చేసింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ న్యాయం జరిగేలాగా కృషి చేస్తామని ఎస్టీ గిరిజన మహిళా ఉద్యోగిపై అసభ్యకరమైన పదజాలంతో కులం పేరుతో శారీరకంగా మానసికంగా వేధింపులు గురిచేసిన పుష్పరాజును అరెస్టు చేసి ఉద్యోగం నుండి తొలగించే వరకు ఊరుకునేది లేదని ధైర్యంగా ఉండాలని ఆమెకు భరోసా ఇవ్వడం జరిగింది..
గిరిజన మహిళా
ఉద్యోగిపై కులం పేరుతో దూషిస్తూ అసభ్యకరంగా మాట్లాడిన పుష్ప రాజు పై ఎస్ టి ఎట్రాసిటి కేసు నమోదు చెయ్యాలని, ఉద్యోగం నుండి తొలగించేలా వెంటనే చర్యలు తీసుకోవాలని లేనియెడల , గిరిజన సంఘాలతో ఉద్యమం చేపడతామని వారు పత్రికా ముఖంగా తెలియ జేశారు.
కార్యక్రమం లో శెట్టి నాగరాజు, కూడా రాధాకృష్ణ, లింగేరి సుందర్ రావు, క్రిష్ణ నాయకులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా స్వాతి నక్షత్ర అభిషేక పూజా కార్యక్రమాలు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండలం వల్లేరవారి పల్లె గ్రామం లో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు చైత్ర మాసం ప్రారంభంతో మూడవ శనివారం స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా వేకువ జామునే స్వామి వారికి అభిషేకం పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది,తదుపరి స్వామి అమ్మవారు గంధం,కుంకుమ, విభూది,తులసి,పలు రకాల పుష్పాలతో ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు,వచ్చిన భక్తులు మాట్లాడుతు స్వామి, అమ్మ వారిని చుచుటకు రెండు కళ్ళు సరిపోవటం లేదు అని చూస్తూ ఉన్నంత సెపు చూస్తూ ఉండాలి అనిపిస్తుంది అని లక్ష్మీనరసింహస్వామి దర్శించుకోవడం వలన మాకు అనుకున్న పనులు కోరిన కోరికలు చీడ,పీడ గ్రహ దోషాలు తొలగిపోయి సకాలం లో మాకు అని నెరవేరుతున్నాయని అలాగే స్వామివారి ఆలయంలో ఉన్నంత సేపు మనసుకు ఎంతో ప్రశాంతత మనశ్శాంతి ఉంటుందని తెలిపారు, తదుపరి వచ్చిన భక్తులకు అమ్మ వారి గంధం అచ్చు,స్వాతి నక్షత్రం కంకణం,తాంబూలం అందించి అన్నదాన ప్రసాద కైంకర్యం నిర్వహించారు,స్వామి వారి జన్మ స్వాతి నక్షత్రం రోజున స్వామివారిని దర్శించుకోవడం వలన ఋణ విముక్తి కలుగుతుందని ప్రగాఢ నమ్మకం అని వేద పండితులు తెలియజేశారు, అన్నదాన కైంకర్యం నిర్వహించినవారు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కుటుంబ సభ్యులు,ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ పెద్దలు ప్రజలు



పాల్గొన్నారుకడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండలం వల్లేలవారి పల్లె గ్రామం లో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు చైత్ర మాసం ప్రారంభంతో మూడవ శనివారం స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా వేకువ జామునే స్వామి వారికి అభిషేకం పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది,తదుపరి స్వామి అమ్మవారు గంధం,కుంకుమ, విభూది,తులసి,పలు రకాల పుష్పాలతో ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు,వచ్చిన భక్తులు మాట్లాడుతు స్వామి, అమ్మ వారిని చుచుటకు రెండు కళ్ళు సరిపోవటం లేదు అని చూస్తూ ఉన్నంత సెపు చూస్తూ ఉండాలి అనిపిస్తుంది అని లక్ష్మీనరసింహస్వామి దర్శించుకోవడం వలన మాకు అనుకున్న పనులు కోరిన కోరికలు చీడ,పీడ గ్రహ దోషాలు తొలగిపోయి సకాలం లో మాకు అని నెరవేరుతున్నాయని అలాగే స్వామివారి ఆలయంలో ఉన్నంత సేపు మనసుకు ఎంతో ప్రశాంతత మనశ్శాంతి ఉంటుందని తెలిపారు, తదుపరి వచ్చిన భక్తులకు అమ్మ వారి గంధం అచ్చు,స్వాతి నక్షత్రం కంకణం,తాంబూలం అందించి అన్నదాన ప్రసాద కైంకర్యం నిర్వహించారు,స్వామి వారి జన్మ స్వాతి నక్షత్రం రోజున స్వామివారిని దర్శించుకోవడం వలన ఋణ విముక్తి కలుగుతుందని ప్రగాఢ నమ్మకం అని వేద పండితులు తెలియజేశారు, అన్నదాన కైంకర్యం నిర్వహించినవారు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కుటుంబ సభ్యులు,ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు

## ప్రజల గడపకు పోలీసు సేవలు- ఆన్‌సైట్ FIRమరింత చేరువలోకి న్యాయం జిల్లా ఎస్పీ

**వనపర్తి జిల్లా సునిత రెడ్డి, ఐపీఎస్., సంఘటన స్థలంలోనే FIR నమోదు చేసే సౌకర్యం.**

**ఉదయం న్యూస్ వనపర్తి**




హత్య, అత్యాచారం, దోపిడీ వంటి సీరియస్ నేరాల్లో తక్షణ స్పందన. మహిళలు, వృద్ధులు, గ్రామీణ ప్రజలకు మరింత ఉపయోగకరం. ప్రజలకు మరింత చేరువగా, వేగవంతంగా మరియు పారదర్శకంగా పోలీస్ సేవలను అందించాలనే లక్ష్యంతో సీరియస్ నేరాలలో ‘ఆన్‌సైట్ FIR విధానాన్ని అమలు చేస్తున్నామని జిల్లా ఎస్పీ శ్రీమతి,సునిత రెడ్డి, ఐపీఎస్.ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... వనపర్తి జిల్లా పోలీసు ప్రజలకు మరింత సౌకర్యవంతమైన సేవలను అందించేందుకు “ఆన్‌సైట్ FIR (On-Site FIR / Doorstep FIR)□□ విధానాన్ని అమలు చేస్తోందని బాధితులు హత్య,అత్యాచారం,దోపిడీ / చోరీ, కిడ్నాప్,మహిళలు, చిన్నారులపై నేరాలు,రోడ్డు ప్రమాదాలు, ఎస్సీ ఎస్టీ, బాల్యవివాహాలు, ర్యాగింగ్ వంటి సీరియస్ నేరాల్లో బాధితులు పోలీస్టేషన్‌కు రావాల్సిన అవసరం లేకుండా, ఎక్కడ ఉంటే అక్కడ బాధితుల నివాసం, హాస్పిటల్, రక్షణ ప్రదేశం, సంఘటన చోటుచేసుకున్న ప్రదేశంలోనే పోలీసు అధికారులు FIRనమోదు చేస్తారు. సంఘటన స్థలంలోనే FIR నమోదు చేయడం ద్వారా ఆధారాలు సేకరణ వేగంగా నిందితులను త్వరగా పట్టుకునే అవకాశం ఉంటుందిని ఈ సేవ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు, మహిళలకు, వృద్ధులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. దీని ద్వారా సమయం ఆదా అవడంతో పాటు, బాధితులకు తక్షణ సహాయం అందుతుందని, ప్రజలు ఎలాంటి సంఘటన జరిగినా భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని ‘ఆన్‌సైట్ FIR’ ద్వారా మీ వద్దకే వచ్చి సేవలు అందిస్తామని ఇది ప్రజల నమ్మకాన్ని పెంచే దిశగా తీసుకున్న కీలక నిర్ణయం. ప్రతి ఒక్కరూ ఈ సేవను వినియోగించుకొని న్యాయం పొందాలని, వనపర్తి జిల్లా పోలీసు ప్రజల భద్రత, సౌకర్యమే లక్ష్యంగా మరిన్ని వినూత్న సేవలను అమలు చేయడానికి కట్టుబడి ఉన్నామని ఎస్పీ తెలిపారు.

## గుడ్డు ధరలు గల్లంతు: పౌల్ట్రీ రైతుల గుండెల్లో రైళ్లు..చికెన్ షాపుల బంద్ సెగ?

**తెలంగాణ చేనేత ఐక్యవేదిక స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



తెలంగాణ చేనేత ఐక్యవేదిక స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో కోడిగుడ్ల ధరలు గణనీయంగా పడిపోవడం పౌల్ట్రీ రంగంలో తీవ్ర ఆందోళనకు దారితీసింది.
ప్రస్తుతం ఒక గుడ్డు ధర రూ.3.50 నుండి రూ.4.50 మధ్య పడిపోవడంతో రైతులు, చిన్న వ్యాపారులు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారు. ఈ సంక్షోభం పౌల్ట్రీ రంగాన్ని తీవ్రంగా దెబ్బతీస్తోంది.ఎందుకీ పరిస్థితి?గుడ్డు ధరలు పడిపోవడానికి ప్రధాన కారణం ఎగుమతులు నిలిచిపోవడం.పశ్చిమాసియాలో నెలకొన్న ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధ వాతావరణం కారణంగా గల్ఫ్ దేశాలకు జరిగే గుడ్ల ఎగుమతులు తీవ్రంగా దెబ్బతిన్నాయి అని.. తెలంగాణ చేనేత ఐక్యవేదిక స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి అన్నారు.హైదరాబాద్ సహా తెలుగు రాష్ట్రాల నుండి రోజూ కోట్ల సంఖ్యలో గుడ్లు విదేశాలకు ఎగుమతి అవుతాయి. కానీ, యుద్ధం కారణంగా ఈ ఎగుమతులు నిలిచిపోయాయి.
దీంతో, విదేశాలకు వెళ్లాల్సిన గుడ్ల నిల్వలన్నీ స్థానిక మార్కెట్‌లోకి వచ్చాయి.
ఫలితంగా, సరఫరా ఒక్కసారిగా పెరిగి ధరలు కుప్పకూలాయి..దీనితో పాటు, వేసవి ప్రభావం కూడా గుడ్డు వినియోగంపై పడింది.ఎండలు కాలంలో గుడ్లు తింటే శరీర వేడి పెరుగుతుందనే భావనతో చాలామంది ప్రజలు గుడ్లు తినడం తగ్గించారు. దీనివల్ల కూడా డిమాండ్ తగ్గి, ధరలు మరింత పడిపోయాయి.పౌల్ట్రీ రైతుల ఆవేదన ?ధరల పతనం పౌల్ట్రీ రైతులను తీవ్రంగా దెబ్బతీసింది..
కోడి ఆహారం, మందులు, ఇతర నిర్వహణ ఖర్చులు పెరిగిపోవడంతో గుడ్ల ఉత్పత్తి వ్యయం పెరిగింది. కానీ, ధరలు పడిపోవడంతో రైతులకు పెట్టుబడి కూడా రాని పరిస్థితి ఏర్పడింది.
చాలామంది రైతులు నష్టాల కారణంగా తమ పౌల్ట్రీ ఫారాలను మూసి వేయడానికి సిద్ధమవుతున్నారు. ఇది పౌల్ట్రీ రంగంపై తీవ్ర ప్రభావం చూపుతుంది.
?చికెన్ షాపుల బంద్ సమ్మె ?ఈ సంక్షోభాన్ని మరింత హైలైట్ చేస్తూ, తెలంగాణ చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ ఏప్రిల్ 1, 2026 నుండి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక బంద్‌కు పిలుపునిచ్చింది.
ఈ బంద్ వల్ల చికెన్ ధరలు పెరిగిపోతాయనే భయంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.
?పరిష్కారం కోసం కృషి?ఈ సంక్షోభాన్ని పరిష్కరించడానికి ప్రభుత్వం , పౌల్ట్రీ అసోసియేషన్‌లు కృషి చేయాలి. ప్రభుత్వం రైతులకు సబ్సిడీలు అందించడం, అలాగే గుడ్ల నిల్వ కోసం సరైన సౌకర్యాలు కల్పించడం ద్వారా రైతులకు సహాయపడాలి. అలాగే, ప్రజలలో గుడ్డు వినియోగంపై అవగాహన పెంచడం ద్వారా కూడా ఈ సమస్యకు పరిష్కారం కనుగొనవచ్చు.ఈ సంక్షోభం పౌల్ట్రీ రంగానికి ఒక పెద్ద సవాలుగా నిలిచింది. కానీ, ప్రభుత్వం,పౌల్ట్రీ అసోసియేషన్‌ల సహకారంతో ఈ సమస్యకు పరిష్కారం కనుగొనవచ్చని ఆశిద్దాం.. తెలంగాణ చేనేత ఐక్యవేదిక స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు అన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# రోజు ఎంత మంది పేషంట్స్ వస్తున్నారు మందులు అందుబాటులో ఉన్నాయా..!!

**మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



హరీష్ రావు మాట్లాడుతూ సకాలంలో డాక్టర్ లు అందుబాటులో ఉండాలి పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలానే లక్ష్యం తో గట్ల మల్యాల లో ఆరోగ్య కేంద్రం ఏర్పాటు.
వాగు అవుతలి గ్రామాల కు వైద్య సేవల కోసమే ఆరోగ్య సేవలు
పేద ప్రజలకు వైద్య సేవల్లో ఎలాంటి ఇబ్బందులు కావద్దు.
అన్ని రకాల మందులు మందులు అందుబాటులో ఉంచాలి
బ్లడ్ శ్యాంపిల్స్ ఎప్పటికప్పుడు టి డయాగ్నోస్టిక్ కి పంపాలి
ఆసుపత్రి నిర్వహణ బాగుండాలి.
నంగునూర్ మండలం గట్ల మల్యాల గ్రామం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు.
రోజు ఎంత మంది పేషంట్స్ వస్తున్నారు.. మందులు అందుబాటులో ఉన్నాయా. అంటూ మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు నంగునూర్ మండలం గట్ల మల్యాల గ్రామం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు.. ఆసుపత్రి లో అందుతున్న సేవలను అడిగి తెల్సు కున్నారు. సకాలంలో డాక్టర్ లు అందుబాటులో ఉండాలని, పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలానే లక్ష్యం తో గట్ల మల్యాల లో వాగు అవుతలి గ్రామాల ప్రజలకి వైద్య సేవల కోసమే ఏర్పాటు చేశామని చెప్పారు.. పేద ప్రజలకు వైద్య సేవల్లో ఎలాంటి ఇబ్బందులు కావద్దని సూచించారు. రోజు వారి పేషంట్స్ వివరాల రిజిస్టర్ ను పరిశీలించారు. అన్ని రకాల మందులు మందులు అందుబాటులో ఉంచాలని చెప్పారు. బ్లడ్ శ్యాంపిల్స్ ఎప్పటికప్పుడు టి డయాగ్నోస్టిక్ కి పంపాలని ఒక్క రోజుల్లోనే రిపోర్ట్ వారికి అందించాలని చెప్పారు. ఆసుపత్రి నిర్వహణ బాగుండాలని పలు సమస్య ల పై సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని చెప్పారు.

# కాంగ్రెస్‌కు బిగ్ షాక్..ఈ నెల 13న బీఆర్ఎస్‌లో చేరనున్న జీవన్ రెడ్డి

**జగిత్యాల ప్రతిని, ఉదయం న్యూస్**



ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయాల్లో పెను మార్పు చోటుచేసుకోబోతోంది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి రాజకీయ భవిష్యత్తుపై గత కొన్ని రోజులుగా జరుగుతున్న ప్రచారానికి తెరపడింది.
ఆయన అధికారికంగా బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ నెల 13న జీవన్ రెడ్డి తన అనుచరులతో కలిసి గులాబీ కండువా కప్పుకోనున్నారు. ఈ రాజకీయ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనంగా మారింది. పార్టీ మార్పు ప్రక్రియలో భాగంగా ఈ నెల 7వ తేదీన కీలక పరిణామం చోటుచేసుకోనుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వయంగా జీవన్ రెడ్డి నివాసానికి వెళ్తారు. పార్టీలోకి రావాలని ఆయనను సాదరంగా ఆహ్వానిస్తారు. కేటీఆర్ పర్యటనతో జగిత్యాల నియోజకవర్గంలో రాజకీయ సందడి మొదలుకానుంది.
జీవన్ రెడ్డి చేరికతో జగిత్యాల కోటలో బీఆర్ఎస్ బలం రెట్టింపు అవుతుందని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. ఆయన వంటి అనుభవజ్ఞుడైన నాయకుడు రావడం వల్ల ఉమ్మడి జిల్లాలో పార్టీకి కొత్త ఊపిరి పోసినట్లవుతుందని గులాబీ నేతలు లెక్కలు వేస్తున్నారు. కేవలం చేరికతోనే ఆగకుండా..జీవన్ రెడ్డికి ఘనస్వాగతం పలికేందుకు భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి.
ఈ అపూర్వ ఘట్టం ముగిసిన వెంటనే జగిత్యాలలోనే పార్టీ ప్లీనరీ నిర్వహించాలని బీఆర్ఎస్ అధిష్టానం ఆలోచిస్తోంది. ప్లీనరీ ద్వారా పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపడమే కాకుండా ప్రతిపక్షాలకు గట్టి హెచ్చరిక పంపాలని గులాబీ బాస్ భావిస్తున్నారు. జగిత్యాల వేదికగా జరిగే ఈ భారీ బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొని భవిష్యత్తు కార్యాచరణను ప్రకటించే అవకాశం ఉంది. ఈ నిర్ణయం ద్వారా ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ తన పట్టును మరింత సుస్థిరం చేసుకోవాలని చూస్తోంది. కాంగ్రెస్‌లో దశాబ్దాల కాలం పనిచేసిన జీవన్ రెడ్డి నిర్ణయం ఆ పార్టీకి కోలుకోలేని దెబ్బగా విశ్లేషకులు భావిస్తున్నారు.

# త్వరలో తెలంగాణలో ఐదు కొత్త పథకాలు!

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



తెలంగాణలో ఐదు కొత్త పథకాలు
తెలంగాణ త్వరలో రేవంత్ సర్కార్ కొత్తగా 5 ప్రతిష్ఠాత్మక పథకాలను అమలు చేసేందుకు సిద్ధమైంది. మొదటగా సీఎం బ్రేక్‌ఫాస్ట్ స్కీం అమలు చేయనుంది. అలాగే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం, విద్యార్థులకు పోషకాహారం అందించే దిశగా మధ్యాహ్న భోజన పథకం విస్తరణ చేయాలని నిర్ణయించింది. దివ్యాంగ విద్యార్థులకు మోటారైజ్డ్ వాహనాలు అందించనుంది. అలాగే రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా వివిధ పంటలు పండించేలా, ప్రత్యామ్నాయమార్గాల వైపు ప్రోత్సహిస్తున్నారు. దీనికోసం రూ.10 వేల వరకు ప్రోత్సాహకాన్ని ఇవ్వాలని భావిస్తోంది.

# కేరళ-తెలంగాణ మధ్య నిప్పు రాజుకుంది...

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



కేరళ రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపు స్టార్ క్యాంపెయినర్‌గా వ్యవహరిస్తున్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయన కేరళలోని ఎల్‌డీఎఫ్ కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నారు. పేదలను పట్టించుకోవడం లేదని, బీజేపీతో అంటగాకుతున్న సీఎం విజయన్..రాష్ట్రాన్ని గాలికి వదిలేశారని వ్యాఖ్యానించారు. కేరళలో నిరుద్యోగం ప్రబలుతోందని, పాలన కూడా గాడి తప్పిందని వ్యాఖ్యానించారు. అయితే, ఈ వ్యాఖ్యలకు విజయన్ సూటిగా బదులిస్తూ సెగ పెంచేశారు.మీరు మాదగ్గర నేర్చుకుంటున్నారు!కేరళలో జరుగుతున్న పాలనను అధ్యయనం చేసేందుకు ఇటీవల తెలంగాణ అధికారులు తిరువనంతపురం వచ్చి.. రెండు రోజుల పాటు అధ్యయనం చేశారని సీఎం విజయన్ ప్రస్తావించారు. -మీకు పాలన చేతనైతే..మా దగ్గరకు ఎందుకు వచ్చారు, అని నిలదీశారు. ముఖ్యంగా భూముల రికార్డుల సేకరణ, భద్రత వంటి అంశాలపై గత ఏడాది తెలంగాణ అధికారులు కేరళకు వెళ్లారు. ఈ విషయాన్ని విజయన్ ప్రస్తావిస్తూ..రేవంత్ సర్కారుపై నిప్పులు చెరిగారు.పేదలపై బుల్‌డోజర్:పేదలను గాలికి వదిలేస్తున్నారన్న సీఎం రేవంత్ వ్యాఖ్యలను అంతే తీవ్రంగా విజయన్ తిప్పికొట్టారు. పేదల ఇళ్లపైకి మీరు బుల్ డోజర్లు పంపిస్తున్నారు.మూసీ ప్రక్షాళనలో భాగంగా.. హైడ్రా చర్యలు మీరు మాకు చెబుతున్నారు. పేదలను ఎలా ట్రీట్ చేయాలో మీ నుంచి మేం నేర్చుకోవాలా? అని వ్యాఖ్యానించారు. తెలంగాణలో పేదలకు నిలువ నీడ తీసేస్తున్న ఒకాయన మనకు పాఠాలు చెప్పేందుకు వచ్చారు.అని ఎద్దేవా చేశారు. కేరల అన్నిరంగాల్లోనూ సుస్థిర, సమ్మిళిత అభివృద్ధి సాధిస్తోందని అన్నారు.
అవినీతిలో మీరే ముందు:ఇక, కేరళలో అవినీతి పెరిగిపోయిందన్న రేవంత్ వ్యాఖ్యలను కూడా కేరళ సీఎం తిప్పికొట్టారు.ఎవరి లెక్కలు ఏంటో చెబుతా అంటూ ఆయన నీతి ఆయోగ్ గణాంకాలను వెల్లడించారు. దేశంలో అతితక్కువ అవినీతి ఉన్న రాష్ట్రం కేరళ అని నీతి ఆయోగే చెప్పిందన్నారు. అవినీతి తక్కువ ఉన్న రాష్ట్రాల జాబితాలో కేరళ 1వ స్థానంలో ఉంటే..తెలంగాణ 6వ స్థానంలో ఉందన్నారు. దీనిని బట్టి ఎవరి రాష్ట్రంలో ఎవరు అవినీతి చేస్తున్నారో తెలియడం లేదా? అని ప్రశ్నించారు.తెలంగాణే పేదరికానికి కేరాఫ్:కేరళలో పేదరికం పెరుగుతోందని..సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలపైనా విజయన్ మండిపడ్డారు. కేరళలో పేదరికం 0.55 శాతమని..అదే తెలంగాణలో 5.88 శాతంగా ఉందన్నారు. ఇది రేవంత్‌కు మచ్చగా కనిపించడం లేదా? అని ప్రశ్నించారు.

# డంపింగ్ యార్డ్ ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించిన: కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

**హుజురాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**





హుజూరాబాద్ లోని సిర్సపల్లి, రంగాపూర్ సమీపంలోని డంపింగ్ యార్డ్ ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించిన అనంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ హాట్ కామెంట్స్ చేశారు. ముఖ్యాంశాలు:
హుజూరాబాద్ లో డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తున్నాంజనావాసాల మధ్యలో డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేయడం సరికాదు?ప్రజలతోపాటు వన్యప్రాణులకు హాని కలిగించే నిర్ణయమిది
గత పాలకులు ప్రతిపాదిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేస్తోంది.
హుజూరాబాద్ ప్రజల ఆందోళనకు బీజేపీ పక్షాన సంపూర్ణ మద్దతిస్తున్నాం.తక్షణమే హుజూరాబాద్ లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి.లేనిపక్షంలో హుజూరాబాద్ ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున బీజేపీ ఉద్యమిస్తుంది
సీఎంకు చిత్తశుద్ధి ఉంటే, డంపింగ్ యార్డ్ ఏర్పాటు స్థలాన్ని పరిశీలించాలి.
ఖతెలంగాణలో 6 గ్యారంటీలను అమలు చేశామని సీఎం చెప్పడం పచ్చి అబద్ధం
6 గ్యారంటీల అమలుపైనా ముఖ్యమంత్రికి సవాల్ విసరుతున్నా..కేరళం మీడియాను తీసుకుని తెలంగాణలో పర్యటిద్దాంతెలంగాణలో 6 గ్యారంటీలను అమలు చేసినట్లు నిరూపిస్తే నేను మంత్రి పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధం.
మహిళలకు రూ.2500లు, తులం బంగారం, స్కూటీ, రూ.4 వేల ఆసరా పెన్షన్లు, విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు, నిరుద్యోగులకు రూ.4 వేల భృతి, కౌలు రైతులు, రైతు కూలీలకు రైతు భరోసా అమలు చేయలేదని నేను నిరూపిస్తా.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధమా?మోదీ చేసిన అభివృద్ధి పనులతోపాటు బీహార్, ఢిల్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన అబద్దాలకు విసిగిపోయి కాంగ్రెస్ ను ఓడించారు.కేరళకు రేవంత్ రెడ్డి వెళ్లింది కాంగ్రెస్ పెద్దలకు మూటలు అప్పగించడానికే,రేవంత్ రెడ్డి చెబుతున్న అబద్దాలే కేరళలో కాంగ్రెస్ ను ఓడించబోతోంది
కేరళ ప్రజలతోపాటు మీడియాకు అప్పీల్ చేస్తున్నా..ఒక్కసారి తెలంగాణకు రండి.6 గ్యారంటీల అమలుపై క్షేత్ర స్థాయిలో ప్రజాభిప్రాయ సేకరణ చేయండి.

# వైద్య సేవలను మరింత మెరుగు పరచాలి

**రాయచోటి, ఏప్రిల్ 04:**



(ఉదయం ప్రతినిధి) అన్నమయ్య జిల్లాలోని అన్ని ప్రభుత్వ వైద్య శాలలలోనూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోనూ మరింతగా వైద్య సేవలను మెరుగుపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు శనివారం అన్నమయ్య జిల్లాలోని రాయచోటి నియోజకవర్గం లోని గాలివీడు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ, వైద్య సేవల పనితీరు, సిబ్బంది హాజరు, మందుల నిల్వలు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు.తనిఖీ సమయంలో సిబ్బంది హాజరు పట్టిక సక్రమంగా నిర్వహించకపోవడం, పలువురు సిబ్బంది గైర్హాజరు ఉన్నట్లు గమనించిన కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రసూతి గది (లేబర్ రూమ్) పరిశీలనలో అత్యవసర మందులు అయిన మెగ్నీషియం సల్ఫేట్, డెక్స్ట్రోస్, అట్రోపిన్,ఆక్సిటోసిన్ మందులు మరియు జంటామైసిన్, డైజోఫాం, మెట్రోనిడజోల్ ఇంజక్షన్లు సక్రమంగా నిల్వ చేయకపోవడం, లేబర్ రూమ్ ప్రోటోకాల్‌కు అనుగుణంగా అత్యవసర ఔషధాల ట్రే మరియు ఇతర ట్రేలను సక్రమంగా నిర్వహించకపోవడంతోపాటు డ్రగ్ స్టోర్‌లో మందుల నిర్వహణలో లోపాలు ఉన్నట్లు గుర్తించారు. ఔషధాల స్టాక్ రిజిస్టర్ సక్రమంగా నిర్వహించకపోవడంపై కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా ఆసుపత్రి పరిసరాలు, లేబర్ రూమ్, జనరల్ వార్డు, మరుగుదొడ్లలో పరిశుభ్రత లోపంపై కలెక్టర్ తీవ్రంగా స్పందించారు. రోగులకు అవసరమైన ప్రాథమిక సదుపాయాలను తక్షణమే మెరుగుపరచాలని, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు గ్రామీణ ప్రజలకు కీలక వైద్య సేవలను అందించే కేంద్రాలుగా ఉంటాయని, అక్కడి సేవలు నాణ్యంగా ఉండేలా సిబ్బంది బాధ్యతతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలకు సమయానికి, నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కలెక్టర్ తెలిపారు.ఈ తనిఖీలో తహసీల్దార్, సీఐ, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.మదనపల్లి జిల్లా కేంద్రం బిటి కాలేజ్ గ్రౌండ్ లో.. శారీరక దృఢత్వం మానసిక ఉల్లాసం పెంపొందేలా 4.91 ఎకరాలలో ఏర్పాటు చేయనున్నక్రీడా మైదానం ఏర్పాటుకు సాంకేతిక అనుమతుల నిమిత్తం వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక బీటి కాలేజీ గ్రౌండ్ నందు .. ప్రభుత్వం ద్వారా క్రీడా మైదానం ఏర్పాటుకు పరిపాలన అనుమతి లభించిందన్నారు. క్రీడలు మరియు ఫిట్‌నెస్ సౌకర్యాల కోసం క్రీడా మైదానం నిర్మాణ ప్రతిపాదనపై మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలన చేశారు. ఈ సందర్భంగా క్రీడా మైదానం ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదిత మ్యాప్ ను కలెక్టర్ పరిశీలించారు. క్రీడా మైదానం ఏర్పాటు చేయనున్న ప్రాంతంలో ల్యాండ్ స్కేపింగ్ పనులు, సరిహద్దుల చుట్టూ ఫెన్సింగ్, వాకింగ్ ట్రాక్, ఆఫీసు రూమ్, స్టోర్ రూమ్, వాలీబాల్, బాస్కెట్బాల్ కోర్టులు, స్ప్రింట్ మరియు లాంగ్ జంప్ సింథటిక్ ట్రాక్లు, యోగ, కరాటే, మహిళలకు ఓపెన్ జిమ్ తదితరాలు ఏర్పాటు చేయడానికి అనువైన స్థలాలు గుర్తింపు, వీటితోపాటు మౌలిక వసతులైన త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, పురుషులకు స్త్రీలకు విడివిడిగా టాయిలెట్లు ఏర్పాటు తదితరాలపై కలెక్టర్ సమగ్రంగా సమీక్షించి అవసరమైన సలహాలు సూచనలు జారీ చేశారు.

# రాజధాని మహానగరంగా రూపుదిద్దుకోవాలనే వై.ఎస్. జగన్ "మావిగన్" ప్రతిపాదన.

**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**




ఆంధ్రప్రదేశ్ రాజధాని మహానగరంగా రూపుదిద్దుకోవాలని, మహా నగరాలతో పోటీ పడాలని, తక్కువ ఖర్చుతో అతివేగంగా అభి వృద్ధి చెందాలని వైయస్సార్ సీపీ చీఫ్, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి "మావిగన్" ప్రతిపాధన చేస్తే దానిపై నారా చంద్రబాబునాయుడు సర్కార్ సాద్యా సాధ్యాలపై కనీసం చర్చించకుండా వైయస్ జగన్ పై కూటమి నేతలు, చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్, లోకేష్ లు నీఛ పదజాలంలో ఉచ్చనీచాలు మరచి కాలకూట విషం చిమ్మడం వారి నీచ రాజకీయానికి పరాకాష్ట అని వైయస్సార్ సిపీ రాష్ట్ర కార్యదర్శి, కమలాపురం నిమోజకవర్గ పరిశీలకుడు రెడ్యశీ వెంకటసుబ్బారెడ్డి ఫైర్ అయ్యారు. కడప నగరంలోని వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యాలయంలో శనివారం రెడ్యశీ వివేకరులతో మాట్లాడుతూ...కనీస మౌలిక సదుపాయాలు,వసతులు లేని 29 గ్రామాల పరిదిలోని రాజదాని అమరావతి పేరుతో ఎకరాకు రూ.రెండు కోట్లు చొప్పున రూ.రెండులక్షల కోట్లు కేవలం నీరు, డ్రైనేజీ, విద్యుత్ కోసమే ఖర్చు చేస్తే, పూర్తి స్థాయిలో అమరావతి నీ నిర్మించడం ఎలాంటి పరిస్థితుల్లో సాధ్యం కానే కాదని ...అందులో 10 శాతం ఖర్చుతో బెంగళూరు, హైదరాబాదు,చెన్నై లాంటి మహానగరాలతో పోటీ పడేవిదంగా మచిలీపట్నం, విజయవాడ-గుంటూరు తో కూడిన మావిగన్ 110కి.మీ కారిడార్ ను రాజధాని ప్రాంతంగా ప్రకటించాలంటూ వై.ఎస్. జగన్ ఆచరణాత్మక ప్రతిపాధన చేస్తే... "తాను పట్టిన కుందేలుకు మూడే కాళ్ళు" అన్నచందాన కనీసం చర్చించకుండా వై.ఎస్.జగన్ పై విషం చిమ్మడం రాష్ట్రాన్ని సర్వనాశనం చేయడం లాంటిదే అని ఆయన వివరించారు. అమరావతిని 2028 కల్లా రెండేళ్ళలో పూర్తి చేసి ప్రధాని నరేంద్రమోది తో అమరావతిని ప్రారంభించి తీరుతానని బీరాలు పలికిన చంద్రబాబు నాయుడు తగుదునమ్మా అంటూ తన సహజ రీతిలో మాట మారుస్తూ ఇది నిరంతర ప్రక్రియ అంటూ ఒక్కరోజులోనే మాట మార్చడం తో ఊసరివెల్లులే సిగ్గుపడుతున్నాయని ఆమన ఎద్దేవా చేశారు. ఇప్పటికే భారతదేశంలో అత్యంత ఎక్కువ అప్పులు చేసిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ చరిత్ర సృష్టించిందని... ఈ పరిస్థితుల్లో లక్షల కోట్లు ఖర్చు చేసి,అప్పు లు చేసి రాజధానిని నిర్మించడమంటె రాష్ట్ర ప్రజలను నట్టేట ముంచడమేనని ఆయన విమర్శించారు.వైయస్ జగన్ దూరదృష్టితో,తన అనుభవాన్ని రంగరించి, మేధావులతో చర్చించి రాష్ట్ర అభివృద్ధికోసం మావిగన్ ప్రతిపాదన చేస్తే దానిపై విషప్రచారం చేయడం, వైయస్ జగన్ వ్యక్తిత్వాన్ని దెబ్బ తీసేవిదంగా టి.డి.పి సోషల్ మీడియా ప్రతినిదులతో చంద్రబాబు సమావేశం పెట్టి, వారికి ప్యాకేజీ ప్రకటించి,వారిని రెచ్చ గొట్టడంలాంటి ప్రతిపాదనలతో వ్యూహం రచించడం ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తులకు తగునా అంటూ ఆయన విరుచుకపడ్డారు. మావిగన్ ప్రతిపాధన రాష్ట్రంలో సంచలనంగా మారడంతో, చర్చలకు దారి తీయడంతో దిక్కుతోచని కూటమి నేతలంతా ఒక్కటై వై.ఎస్. జగన్ పై వ్యక్తిగత విమర్శలతో,నీచ పథజాలంతో విమర్శలు చేయడం, విరుచుకపడడం ఏమిటని? ఆయన సూటిగా ప్రశ్నించారు. అమరావతి పేరుతో రాజధాని ఉండడంతో దానిని దేవతలరాజుధాని గా కూటమి నేతలు ప్రచారం చేస్తున్నారని... మరి మృత్యుంజయుడు అని పేరుంటే ఆ వ్యక్తికి మరణం ఉండదా? అని ఆయన చలోక్తి విసిరారు. వైఎస్.

# బద్వేలు టిడిపి ఇంచార్జ్ రితేష్ రెడ్డి పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర అసంతృప్తి అసహనం

**గత 25 సంవత్సరాలుగా బద్వేల్ అసెంబ్లీలో తెలుగుదేశం అభ్యర్థులు గెలవకపోవడంపై మండిపడిన ముఖ్యమంత్రి**

**రెండు రోజుల క్రితం ఒంటిమిట్ట టీటీడీ గెస్ట్ హౌస్ లో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన బద్వేలు టిడిపి ఇన్చార్జి రితేష్ రెడ్డి**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**





బద్వేలు టిడిపి ఇన్చార్జి రితేష్ రెడ్డి పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర అసంతృప్తి అసహనం వ్యక్తం చేశారు. ఒంటిమిట్ట సీతారామ కళ్యాణం లో పాల్గొన్న ముఖ్యమంత్రి ఆ మరుసటి రోజు ఒంటిమిట్ట టిటిడి గెస్ట్ హౌస్ లో ఉమ్మడి కడప జిల్లా నాయకులతో విడివిడిగా సమావేశం అయ్యారు. అలాగే బద్వేల్ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి రితేష్ రెడ్డి ముఖ్యమంత్రి నీ కలిశారు రితేష్ రెడ్డి తో ముఖ్యమంత్రి మాట్లాడుతూనే ఆయనపై తీవ్ర అసంతృప్తి అసహనం వ్యక్తం చేశారు ఇందుకు కారణం లేకపోలేదు. బద్వేలు నియోజకవర్గంలో గత 25 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ గెలవకపోవడమే ఇందుకు బలమైన కారణం. ఒకప్పుడు బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉండేది. కానీ ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఈ విషయంలో అనేక రాజకీయ కారణాలు లేకపోలేదు. ప్రస్తుతం బద్వేలు నియోజకవర్గం వైసీపీకి కంచుకోటగా ఉంది. అంతేగాక కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బద్వేలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలో చిచ్చు బయలుదేరింది. డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి ఒక వర్గంగా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆమె కుమారుడు టిడిపి ఇన్చార్జి రితేష్ రెడ్డి మరో వర్గంగా ఉన్నారు ఇది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యమే ఈ విషయం పార్టీ అధిష్టానం కూడా బాగా తెలుసు. ప్రస్తుతం సూర్యనారాయణ రెడ్డి వర్గం బద్వేలు నియోజకవర్గంలో బలంగా ఉంది ఇటీవల పార్టీ నిర్వహించిన సర్వేలో సూర్యనారాయణ రెడ్డి వైపు నాయకులు కార్యకర్తలు ప్రజలు మొగ్గ చూపారు అప్పటినుంచి వర్గ విభేదాలు తారాస్థాయికి చేరాయి. ప్రస్తుత బద్వేలు టిడిపి ఇంచార్జి రితేష్ రెడ్డిని తప్పించి ఇంచార్జి పగ్గాలు సూర్యనారాయణ రెడ్డికి ఇస్తారని ఎప్పటినుంచో ప్రచారం లేకపోలేదు.

**టిడిపి ఇన్చార్జిగా డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి**

**వారం పది రోజుల్లో అధికారిక ప్రకటన?**

కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గ రాజకీయాలు ప్రస్తుతం అత్యంత ఆసక్తికరంగా మారాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న ఈ ప్రాంతాన్ని ఎలాగైనా దక్కించుకోవాలని అధికార తెలుగుదేశం పార్టీ వ్యూహాలు రచిస్తోంది. ఈ క్రమంలో ప్రస్తుత ఇన్ఛార్జ్ రితీష్ రెడ్డిని పక్కన పెట్టి, కొత్త నాయకత్వానికి బాధ్యతలు అప్పగించే యోచనలో అధిష్టానం ఉన్నట్లు తెలుస్తోంది. వరుస ఓటములతో సతమతమవుతున్న పార్టీని గట్టెక్కించేందుకు డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి పేరును పరిశీలిస్తున్నట్లు సమాచారం. గడిచిన ఆరు ఎన్నికలుగా ఎదురవుతున్న పరాజయాలకు చెక్ పెట్టడమే లక్ష్యంగా టీడీపీ అడుగులు వేస్తోంది. రాబోయే వారం రోజుల్లో బద్వేల్ కొత్త ఇన్ఛార్జ్ ఎవరనే దానిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

**టీడీపీ కంచుకోటలో వైసీపీ హవా**

ఒకప్పుడు బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి బలమైన కోటగా ఉండేది. దివంగత నేత వీరారెడ్డి హయాంలో ఇక్కడ టీడీపీ తిరుగులేని శక్తిగా వెలుగొందింది. అయితే, గత ఆరు ఎన్నికల నుంచి పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. తొలుత కాంగ్రెస్, ఆ తర్వాత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలు ఇక్కడ పాగా వేశాయి. ముఖ్యంగా పులివెందుల తర్వాత బద్వేల్‌ను వైసీపీ తన రెండో కంచుకోటగా మార్చుకుంది. ప్రస్తుతానికి ఇక్కడ వైసీపీ ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహిస్తుండగా, టీడీపీ తన పూర్వ వైభవాన్ని చాటుకోవడానికి తీవ్రంగా శ్రమిస్తోంది.
వరుస పరాజయాలపై అధిష్టానం సీరియస్బద్వేల్ నియోజకవర్గంలో వీరారెడ్డి కుటుంబానికి టీడీపీ అధిష్టానం ఎప్పుడూ ప్రాధాన్యతనిస్తూనే వచ్చింది. ప్రస్తుత ఇన్ఛార్జ్ రితీష్ రెడ్డికి కూడా పార్టీ అండగా నిలిచింది. అంతేకాకుండా, ప్రస్తుత దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి వీరారెడ్డి కుటుంబం దగ్గరి బంధువులు కావడంతో పరోక్షంగా కొంత సానుకూలత ఉంది. అయితే, వరుసగా ఆరు పర్యాయాలు ఓటమి పాలు కావడంతో చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని నాయకత్వం ఈసారి కఠిన నిర్ణయం తీసుకునే దిశగా అడుగులు వేస్తోంది. సానుభూతి కంటే గెలుపు గుర్రాలకే ప్రాధాన్యత ఇవ్వాలని పార్టీ భావిస్తోంది.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# క్రీడలు స్ఫూర్తినిస్తాయి

ప్రధానోపాధ్యాయురాలు గౌసియా

**కౌతాళం ఉదయం న్యూస్**




: క్రీడలు స్ఫూర్తినిస్తాయని పిల్లలు ఐక్యత భావం పెరుగుతుందని కామవరం జిల్లా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గౌసియా పేర్కొన్నారు. శనివారం క్రీడా మరియు సంస్కృతిగా వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు క్రీడా మరియు సంస్కృతి వారోత్సవాలు భాగంగా పిల్లలకు ఆట పోటీలను నిర్వహించారు.గెలిచిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు టీచర్లు పాల్గొన్నారు.

## మహిళలు వృత్తి శిక్షణల ద్వారా ఆర్థిక స్వేచ్ఛ సాధించాలి

వారికి ప్రభుత్వము ఎప్పుడు అండగా ఉంటుంది. మహబూబ్నగర్ ఎమ్మెల్యే ఎన్.ఎం శ్రీనివాసరెడ్డి.
మహబూబ్నగర్ మేయర్ గుమ్మల మమతా శ్రీనివాస్.

**ఉదయం న్యూస్ వనపర్తి.**

4-4-2026. శనివారం



మహబూబ్‌నగర్ పట్టణ ప్రాంతంలోని స్వయం సహాయక సంఘాల (గా౦+) మహిళలకు ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే దిశగా స్కూల్ యూనిఫాం టైలరింగ్ మరియు కటింగ్ రంగంలో శిక్షణ ఇచ్చేందుకు 4 రోజుల నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ విశేష కార్యక్రమానికి గౌరవ మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు మున్సిపల్ మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్ గారు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రవీణ్ కుమార్ గారు, మరియు పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొని మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. మహిళలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా, ఇలాంటి శిక్షణా కార్యక్రమాల ద్వారా ఆర్థిక స్వేచ్ఛను సాధించాలని, వారికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నేతలు ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

## బడ్జెట్ అవుట్‌రీచ్ 2026--27 కార్యక్రమం.

**నంద్యాల ఏప్రిల్ 4 :-ఉదయం న్యూస్ ప్రతినిధి**




ఈ కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ ఎన్ఎండి ఫరూక్ గారు, జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా గారు, నందికొట్కూరు శాసనసభ్యులు శ్రీ గిత్త జయసూర్య గారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ధర్మవరం సుబ్బారెడ్డి గారు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్లను సన్మానించిన ఎంపీడీవో

**బేతంచర్ల, ఉదయం న్యూస్: బేతంచర్ల**



మండలంలోని వివిధ గ్రామాలలో సర్పంచ్ ల పదవీకాలం ముగియడంతో శనివారం నాడు ఎంపీడీవో కార్యాలయంలో వారికి సన్మాన కార్యక్రమ సభను ఎంపీడీవో పజాల్ రెహమాన్, ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచులు తమ గ్రామానికి చేసిన సేవలను కొనియాడారు. రాజ్యాంగం గ్రామ ప్రథమ పౌరినిగా సర్పంచ్ ను పరిగణిస్తుందని వారు తెలియజేశారు. అనంతరం వారికి దృశ్యాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన నాయకులు

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



పత్తికొండ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ లక్ష్మీ బాయి కుమారుని వివాహ వేడుకలకు మండల పరిధిలోని గల పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు శనివారం రోజున హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ అల్లంకొండ నబి సాహెబ్,ఉప్పర్లపల్లె సొసైటీ అధ్యక్షులు అప్పా వేణుగోపాల్, మాజీ ఎంపీపీ కొమ్ము వెంకటేష్,టిడిపి సీనియర్ నాయకులు ఎర్రగుడి వెంకటస్వామి,మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్,మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సన్‌రైజ్ జూనియర్ కళాశాల ను ప్రారంభించిన రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్.

**నంద్యాల, ఏప్రిల్ 04:- ఉదయం న్యూస్ ప్రతినిధి**



నంద్యాల పట్టణం స్థానిక మున్సిపల్ ఆఫీస్ దగ్గర పద్మావతి నగర్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన సన్‌రైజ్ జూనియర్ కళాశాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ శనివారం ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ప్రైవేట్ విద్యాసంస్థల పాత్ర కీలకమన్నారు . ఐఐటి- జెఈఈ , నీట్ వంటి పోటీ పరీక్షల్లో విద్యార్థులు రాణించేలా ఉత్తమ శిక్షణ అందించాలని కళాశాల యాజమాన్యానికి సూచించారు. అలాగే సన్‌రైజ్ జూనియర్ కళాశాల యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారుకళాశాల యాజమాన్యం మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అనుభవజ్ఞులైన అధ్యాపకులతో ఉత్తమ కోచింగ్ ప్రోగ్రామ్‌లను (ఐఐటీ జేఈఈ మైన్స్ /అడ్వాన్స్ , ఎఐఐఎమ్ఎస్ /నీట్ ) అందిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని నంద్యాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారుఈ కార్యక్రమంలో నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, కళాశాల చైర్మన్ పరుచూరి శ్రీరాములు , డైరెక్టర్లు అనిల్ కుమార్ , శ్రీరాములు , కొండా రమేష్ మరియు కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## బోవిళ్ల రామకృష్ణారెడ్డి స్వగృహానికి వెళ్లి ఆత్మీయశీ గా పలకరించిన ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్య నారాయణ రెడ్డి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేలు నియోజకవర్గ అట్లూరు మండలం మాజీ మండల పార్టీ అధ్యక్షులు బోవిళ్ల రామకృష్ణారెడ్డి స్వగృహానికి ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి శనివారం వెళ్లి ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఆయన యోగక్షేమాలను అడిగి తెలుసుకుని, ఆరోగ్య పరిస్థితి, కుటుంబ పరిస్థితులపై సానుభూతితో మాట్లాడారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, పార్టీ కోసం ఎంతోకాలం సేవలందించిన సీనియర్ నాయకులను పరామర్శించడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. నాయకుల మధ్య ఇలాంటి ఆత్మీయత, పరస్పర గౌరవం పార్టీ బలోపేతానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అట్లూరు మండల నాయకులు పోతిరెడ్డి రెడ్డెయ్య,పాలకొండు రాజశేఖర్ రెడ్డి,గురు ప్రసాద్ రెడ్డి, గంగాధర్ రెడ్డి, బీరం జయరామిరెడ్డి, నరసింహారెడ్డి,నరసారెడ్డి,బోవిళ్ళ హరి ప్రసాద్ రెడ్డి,మట్లి ఈశ్వరరెడి ,సంజీవ్,దేవర వెంకటేష్,అయవరయ్య ,తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 9న మాజీ మంత్రి తన్నీరు.హరీష్ రావు పర్యటన విజయవంతం చేద్దాం.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ నిర్మాణ ప్రతిపాదన వ్యర్థం.ప్రజాధనాన్ని లూటీ చేయడానికి కాంగ్రెస్ నాయకుల ప్రయత్నం. సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి. మాజీ మంత్రి తన్నీరు.హరీష్ రావు ఈనెల 9న గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ నిర్మాణ ప్రతిపాదన వ్యతిరేఖ అఖిలపక్ష పోరాట సమితి నాయకులు చేస్తున్న దీక్షలకు సంఘీభావం తెలపడానికి వస్తున్నారని వారి పర్యటన విజయవంతం చేయాలి అని సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. హరీష్ రావు పర్యటన కోసం ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశములో నిరంజన్ రెడ్డి రావుల.చంద్రశేఖర్ రెడ్డి తో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పాత్ర అత్యంత కీలకమైందని ప్రజాసమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తెచ్చి ప్రజలకు అండగా నిలవాలని అన్నారు. ప్రజా ధనాన్ని లూటీ చేయడానికి కాంగ్రెస్ నాయకులు గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ ప్రతిపాదన ముందుకు తెచ్చారని దీన్ని వ్యతిరేకిస్తూ రైతులు 97రోజులుగా దీక్షలు చేస్తున్న పట్టించుకోకపోవడం రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి తెలియజేస్తుందని అన్నారు. హరీష్ రావు పర్యటనతో రైతులకు ఖచ్చితంగా మేలు జరుగుతుందని నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజలు,నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. మరోసారీ నిరంజన్ రెడ్డి గెలుపు అభివృద్ధికి మలుపు. రావుల.చంద్రశేఖర్ రెడ్డి మాజీ ఎం.పి. నిరంజన్ రెడ్డి ఆధ్వర్యములో హరీష్ రావు పర్యటన విజయవంతం చేద్దాం అని రావుల చంద్రశేఖరరెడ్డి పిలుపునిచ్చారు. 99రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక చేసేముందు ఆరు గ్యారంటీలు 11డిక్లరేషన్లు,420హామీల గుర్చి ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 9తారీఖు హరీష్ రావు గారి పర్యటనను విజయవంతం చేయాలి అని విజ్ఞప్తి చేశారు. కె.సి.ఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి అమానుషం. గజ్వేల్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడాని మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.

## మామిడి వలస రెవెన్యూ గ్రామంలో 26 పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ

**ఖచ్చితమైన కొలతలతో, ప్రభుత్వ రాజముద్రతో పుస్తకాల పంపిణీమామిడి వలస గ్రామంలో రీ-సర్వే ప్రక్రియ విజయవంతంరెవిన్యూ డివిజనల్ అధికారి ఎం.వి.ఎస్ లోకేశ్వరరావు వెల్లడి**

**ఉదయం న్యూస్ అల్లూరి జిల్లా పాడేరు:**




డుంబ్రిగుడ, ఏప్రిల్ 04: అరకు నియోజకవర్గం డుంబ్రిగుడ మండల పరిధిలోని కొర్ర పంచాయతీలో శనివారం రైతులకు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. మామిడి వలస గ్రామంలో రీ-సర్వే ప్రక్రియ విజయవంతంగా పూర్తయిన నేపథ్యంలో, ప్రభుత్వం జారీ చేసిన రాజముద్ర తో ఉన్న కొత్త పాసు పుస్తకాలను రెవిన్యూ డివిజనల్ అధికారి ఎం వి ఎస్ లోకేశ్వరరావు, తహసీల్దార్ త్రివేణి, మండల ప్రజా ప్రతినిధులు లబ్ధిదారులకు అందజేశారు.రీ-సర్వే అనంతరం ఖచ్చితమైన కొలతలతో, ప్రభుత్వ రాజముద్రతో ముద్రించిన 26 పట్టాదారు పాసు పుస్తకాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డూమ్బ్రిగూడ మండలం తహసీల్దార్ త్రివేణి, తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారి మాట్లాడుతూ రైతుల భూములకు భద్రత కల్పించడమే లక్ష్యంగా రీ-సర్వే నిర్వహించి, రాజముద్రతో కూడిన అధికారిక పత్రాలను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ పుస్తకాల వల్ల రైతులకు బ్యాంకు రుణాలు పొందడంలోనూ, భూ వివాదాల పరిష్కారంలోనూ ఎంతో మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. పాసు పుస్తకం లో ఉన్న క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి అన్ని వివరాలు తెలుసుకోవచ్చు. భూ విస్తీర్ణం ఖచ్చితమైన మ్యాప్ కూడా పొందుపరచడం జరిగింది. తమ చేతుల్లోకి అధికారిక పాసు పుస్తకాలు రావడంతో మామిడివలస గ్రామ రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. తదుపరి పాసు పుస్తకాలు పంపిణీ విషయమై రాష్ట్ర ప్రభుత్వము నుండి ఐ వి ఆర్ ఎస్ ఫోన్ కాల్స్ వచ్చినప్పుడు పట్టదారులు ఏ విధంగా స్పందించాలో అవగాహన కల్పించారు.




# గజ్వేల్ క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ గుండాల దాడి అమానుషం

హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్

**హుస్నాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

ఇది ఇందిరమ్మ రాజ్యమా రేవంత్ రెడ్డి గూండా రాజ్యమా అర్థం కాని పరిస్థితి నెలకొంది దాడి చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలిహుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్.

సిద్దిపేట జిల్లా గజ్వేల్ కెసిఆర్ క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడం అమానుషమైన చర్య అని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ నేత, తెలంగాణ రాష్ట్ర ప్రదాత, మాజీ సీఎం ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై దాడి చేసి ఫర్నిచర్ల ధ్వంసం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నియంత ధోరణికి నిదర్శనంగా కనిపిస్తోందన్నారు.తమది ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకునే రేవంత్ రెడ్డి తన గుండా రాజ్యాన్ని నడిపిస్తున్నాడని విమర్శించారు.గడిచిన పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఒక ప్రతిపక్ష నేత క్యాంపు కార్యాలయం పై దాడి చేయడం బాధాకరమన్నారు.డిసిసి అధ్యక్షురాలి హోదాలో ఉండి కూడా కాంగ్రెస్ నాయకులను రెచ్చగొట్టి దాడులకు పాల్పడడం ఆంక్షరెడ్డి కి తగదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేని రేవంత్ రెడ్డి ఇలా ప్రతిపక్ష ఎమ్మెల్యేల క్యాంపు ఆఫీసుల పైకి కార్యకర్తలను ఉసిగొల్పడం ఆయన గుండా గిరికి నిదర్శనం అన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా దాడి చేసిన కాంగ్రెస్ గుండాలపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

## వైయస్సార్ కడప జిల్లా పుష్పగిరి బ్రహ్మోత్సవాలకు పీఠాధిపతికి ఆహ్వానం..

**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**



బ్రహ్మోత్సవాలు ఈనెల 21 నుంచి 23 వరకు... వల్లూరు మండలంలోని అత్యంత ప్రసిద్ధి చెందిన దక్షిణకాశీ ,పంచనదీ క్షేత్రం పుష్పగిరి బ్రహ్మోత్సవాలకు పుష్పగిరి పీఠాధిపతి శ్రీ విద్యా శంకర భారతికిశ్రీ వైద్యనాథ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు రాజేష్ శర్మ హైదరాబాద్ బేగంపేట్ పుష్పగిరి మఠంలోఆహ్వానించినట్లు శనివారం మీడియాకు తెలిపారు .పుష్పగిరి బ్రహ్మోత్సవాలు ఈనెల 15 నుంచి 23 వరకు జరగనున్నట్లు చెప్పారు.పీఠాధిపతి ఈ మాసం 21వ తేదీ శంకర జయంతి కావటంతో ఆరోజే రథోత్సవం నిర్వహించుకోవాలని ఆయన ఆజ్ఞాపించినట్లు రాజేష్ వెల్లడించారు.

## గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై దాడి?

ప్రజాస్వామ్యంపై సీఎం రేవంత్ రెడ్డి చేయించిన దాడి: మాజీ మంత్రి హరీష్ రావు

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఉదయం న్యూస్**



గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి జరిగింది. కార్యాలయంపై కాంగ్రెస్ గూండాల దాడి చేశారని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు.ఈ మేరకు శనివారం ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు.ముమ్మాటికీ ఇది సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో జరిగిన దాడి అని ఆరోపించారు.మాజీ మంత్రి హరీష్ రావు,ప్రజాస్వామ్యంపై సీఎం చేయించిన దాడి అన్నారు.

పట్టపగలు అధికార మదం తో విర్రవీగుతూ సోయి మరచి వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నాయకుల తీరు బీహార్ గ్యాంగ్‌ను తలపి స్తోందన్నారు. ఏకంగా ప్రజా ప్రతినిధుల క్యాంపు కార్యా లయాల పైనే ముప్పేట దాడులు చేస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నట్లా లేనట్లా? అని ప్రశ్నించారు.

కాంగ్రెస్ పాలనలో ప్రజా ప్రతినిధులపై దాడులు, ప్రజా సంఘాలపై దాడులు, మీడియాపై దాడులు నిత్యకృత్యం కావడం సిగ్గుచేటన్నారు.శాంతి భద్రతలను కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం కాంగ్రెస్ పార్టీకి ప్రైవేట్ సైన్యంలా మారిపోయారా ఎందుకు అడ్డుకోవడం లేదు అని ప్రశ్నించారు.

# పవిత్ర తిరుమలపై మచ్చగా బి.ఆర్ నాయుడు" --ఎర్రకోట రాజీవ్ రెడ్డి

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

ఎమ్మిగనూరు పట్టణంలో వైఎస్సార్‌సీపీ నేతల ఆగ్రహ జ్వాలలు
ఎమ్మిగనూరులో జరిగిన భారీ నిరసన ర్యాలీలో టీటీడీ చైర్మన్‌గా కొనసాగుతున్న బి.ఆర్ నాయుడు పై వైఎస్సార్‌సీపీ ఎమ్మిగనూరు నియోజకవర్గ సమన్వయకర్త ఎర్రకోట రాజీవ్ రెడ్డి గారు మరియు రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి ఎమ్మిగనూరు నియోజకవర్గ పార్టీ శ్రేణులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు . ఎమ్మిగనూరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ ట్యాంక్ బండ్ రోడ్డు శ్రీ శ్రీ మారుతి వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు భారీగా సాగిందిఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు"తిరుమల పవిత్రతను కాపాడండి", "బి.ఆర్ నాయుడు ను వెంటనే తొలగించండి"




మహిళలతో అక్రమ సంబంధాల గురించి అడిగితే బెదిరింపులు, అక్రమ అరెస్టులశ్రీవారి పవిత్రతను కాపాడే పదవిలో భూతు, రోత నాయుడు సిగ్గు సిగ్గు.. రాజీనామా చెయ్యమన్నందుకు హింస దౌర్జన్యాలతో ప్రతిపక్షంపై రాక్షసకాండ......అంటూ గట్టిగా నినాదాలు చేశారు."పవిత్ర స్థలాన్ని అపవిత్రం చేసిన నాయకత్వం"కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి నిలువెత్తు చిహ్నమైన తిరుమల తిరుపతి దేవస్థానం వంటి మహా పుణ్యక్షేత్రాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ఉన్న వ్యక్తే, తన ప్రవర్తనతో ఆ పవిత్రతను కాలరాస్తున్నాడని మండిపడ్డారు'ఇది కేవలం పరిపాలనా వైఫల్యం కాదు... ఇది భక్తుల విశ్వాసంపై జరిగిన దాడి" అని ఘాటుగా వ్యాఖ్యానించారు.అనైతికతకు ప్రతీక -- చైర్మన్ పదవికి అవమానం"మహిళలపై అనైతిక ప్రవర్తన ఆరోపణలు ఎదుర్కొంటూ, వాటిపై ప్రశ్నిస్తే బెదిరింపులు, అక్రమ చర్యలకు దిగడం --- ఇవన్నీ ఒక ప్రజా బాధ్యత గల పదవిలో ఉన్న వ్యక్తి లక్షణాలు కావని తీవ్రంగా ధ్వజమెత్తారు.ఇలాంటి వ్యక్తి చైర్మన్ కుర్చీలో కూర్చోవడం తిరుమల మహత్యానికే అవమానం" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.'సిగ్గు లేకుండా పదవిలో కొనసాగడం దారుణం"-తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్నప్పటికీ పదవిని వదలకుండా కొనసాగడం నైతిక పతనానికి పరాకాష్ట అని విమర్శించారు.భక్తుల ముందు కనీస గౌరవం ఉంటే, ఒక్క క్షణం కూడా ఆ కుర్చీలో ఉండేవాడు కాదు"అంటూ తీవ్రంగా విరుచుకుపడ్డారు. "హిందూ సమాజాన్ని అవమానించిన చర్యలు"ప్రపంచవ్యాప్తంగా గౌరవం పొందిన తిరుమల క్షేత్ర ప్రతిష్టను కాపాడాల్సిన బాధ్యత ఉన్న వ్యక్తే ఇలాంటి ఆరోపణలకు కేంద్రంగా మారడం హిందూ సమాజానికి తీవ్ర అవమానమని పేర్కొన్నారు."తిరుమల సేవ అంటే భక్తి,వినయం... కానీ ఇక్కడ కనిపిస్తున్నది అహంకారం, అనైతికత" అని తీవ్రంగా దుయ్యబట్టారు. "వెంటనే తొలగించకపోతే ప్రజా ఉద్యమం"
బి.ఆర్ నాయుడు ను తక్షణమే పదవి నుండి తొలగించాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.
"తిరుమల పవిత్రతతో ఎవరైనా ఆడుకుంటే సహించేది లేదు... ఇది భక్తుల ఆత్మగౌరవానికి సంబంధించిన విషయం" లిఎర్రకోట రాజీవ్ రెడ్డి అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ, వివిధ మండలాల రాష్ట్ర, జిల్లా,నియోజకవర్గ ఉమండల స్థాయి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ చైర్మన్, వైస్ చైర్మన్ లు,మండల కన్వీనర్లు,మాజీ కౌన్సిలర్లు, ఎంపీపీలు ఎంపీటీసీలు జడ్పిటిసిలు, సర్పంచులు, వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.. చివరగా ఒకే స్వరం వినిపించింది:
"పవిత్ర తిరుమలపై మచ్చగా మారిన నాయకత్వాన్ని వెంటనే తొలగించాలి!

# శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

**హోళగుంద ఉదయంన్యూస్**

మండల కేంద్రంలో శనివారం అగ్రహారంశ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో కోటవీధిలోశ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు జలాభిషేకం పంచామృత అభిషేకం బిల్వార్చన ఆకు పూజ పెద్ద ఎత్తున పూలమాలతో అలంకరణలు దేవుడికి నైవేద్యం అర్పించి అర్చకులు మహా మంగళారతితో పూజలు ముగిశాయి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదం అందజేశారు. అలాగే అన్ని గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి పూజలు జరిగాయి.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన మూలే రామేశ్వర్ రెడ్డి...



**కొలిమిగుండ్ల ఏప్రిల్ 4 ఉదయం న్యూస్**

కొలిమిగుండ్ల మండలంలోని దలవాయిపల్లి గ్రామానికి చెందిన గజ్జల వెంకట సుబ్బారెడ్డి గజ్జల సరస్వతి దంపతుల కుమారుడు గజ్జల ఉపేంద్ర కుమార్ రెడ్డి గజ్జల సుకన్య వివాహ వేడుకల్లో టిడిపి మండల అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. యాడికి మండలం నిట్టూరు గ్రామంలో ఉన్న శ్రీనివాస కళ్యాణ మండపంలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో లోకేపల్లి ప్రసాద్ రెడ్డి, ఇంకా గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు వ్యవహార శైలిపై వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో నిరసన

**కడప నగరం పట్టణంలోని పవిత్ర పుణ్య దేవస్థానమైన దేవుని కడప వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో 101 టెంకాయలు కొట్టి వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు**

**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**

బిఆర్ నాయుడు అనైతిక కార్యకలాపాలు, ఆయన వ్యవహార శైలితో టీటీడీ పవిత్రతను దెబ్బతీస్తున్నాడని ఆయనకు మంచి బుద్ధి ప్రసాదించాలని శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూబిఆర్ నాయుడు టీటీడీ చైర్మన్ పదవి నుంచి వెంటనే తొలగించి టిటిడి పవిత్రతను కాపాడాలని వైఎస్ఆర్సిపి నాయకుల డిమాండ్ చేసిన అన్నమయ్య జిల్లా పరిశీలకులు,మరియు రాష్ట్ర సీఈసీ మెంబర్ కేబిసురేష్‌బిబాబు గారురాష్ట్ర



మాజీ ఉప ముఖ్యమంత్రి వర్యులు ఎస్‌బిబిబిఅంజద్‌బిభాష గారు ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి గారుమాజీ మేయర్ పాకసురేష్ గారుకడప జిల్లా మహిళా అధ్యక్షురాలు తెలుగుపులివెంకటసుబ్బమ్మ గారుపాల్గొన్న జిల్లా మరియు నగర అనుబంధ సంఘ నాయకులు పార్టీ కార్యకర్తలు మరియు వైఎస్ఆర్సిపి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# నేడే సాయిబన్న తాత ఉరుసు ఉత్సవాలు

**హోళగుంద ఉదయం న్యూస్**

మండల కేంద్రంలో శనివారం కొలువైన శ్రీ సాయి బన్న తాత దర్గాలో ఉరుసు ఉత్సవాలు కంగు బంగారం అనుకున్న వారికి అనుకున్నట్టు మంచిగా జరిగిందని భక్తుల నమ్మకం ఉరుసు ఉత్సవాలకి ఆంధ్ర కర్ణాటక భక్తులు పెద్ద సంఖ్యలో ఇస్తారని దర్గా నిర్వాహకులు తెలిపారు

# జాబిల్లి ఆవలివైపునకు చైనా రాకెట్.. భారత్ సహా పొరుగు దేశాలు ఆందోళన!

పొరుగు దేశం చైనా చేపట్టిన అంతరిక్ష ప్రయోగాలు పొరుగు దేశాలను తీవ్ర కలవరానికి గురిచేస్తున్నాయి. ఆ దేశం చేపట్టిన ప్రయోగాల వల్ల తమ భూభాగంపై ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నాయి. ఉపగ్రహాలు, రాకెట్లు నియంత్రణ కోల్పోయి భూ వాతావరణంలోకి ప్రవేశించినప్పుడు శిథిలాలు పొరుగు దేశాల్లో కూలిపోయిన సందర్భాలు ఉన్నాయి. తాజాగా, చైనా ఓ భారీ ప్రయోగం చేపట్టింది. ఏకంగా చంద్రుడి చీకటి ప్రాంతానికి రాకెట్‌ను పంపడం గమనార్హం. జాబిల్లి ఆవలి ప్రదేశంలోకి చైనా ఓ ఉపగ్రహాన్ని ప్రయోగించింది. చైనా నేషనల్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ ప్రకారం.. బుధవారం ఉదయం హైనాన్స్ ప్రావిన్సుల నుంచి లాంగ్ మార్చ్ 8 రాకెట్ ద్వారా క్యూకియావ్-2 అనే 1.2 టన్నుల బరువున్న శాటిలైట్‌ను పంపారు. భవిష్యత్తులో చంద్రుడిపై ప్రయోగాలకు సంబంధించిన సమాచారాన్ని భూమిపైకి పంపేందుకు దీనిని డ్రాగన్ వినియోగించనుంది. సాధారణంగా చంద్రుడిపై మనకు కనిపించే భాగం నుంచి భూమిపైకి సమాచారం పంపడం సులువు. కానీ, చీకటిగా ఉండే ఆవలి భాగం నుంచి కమ్యూనికేషన్లను నెలకొల్పడం అసాధ్యం. కానీ, చైనా ప్రమాదకర ప్రయోగం నిర్వహించింది. తాజాగా, ప్రయోగించిన క్యూకియావ్-2 చంద్రుడి చుట్టూ పరిభ్రమిస్తూ.. వచ్చే మే నెలలో చేపట్టనున్న ఛాంగీ-6 మిషన్ నుంచి సంకేతాలను భూమిపైకి చేరవేయాల్సి ఉంటుంది. చాంగీ ప్రాజెక్టులో భాగంగా చంద్రుడి అవతలివైపు ఉన్న మట్టి, ఇతర ఖనిజాల నమూనాలను చైనా సేకరించనుంది. 2026లో ప్రయోగించే లక్ష్యాన్ని నిర్దేశించుకున్న చాంగీ-7, 2028లోని చాంగీ-8కు కూడా ఈ ఉపగ్రహం సహకారం అందిస్తుంది. అంతేకాదు, జాబిల్లిపైకి తలపెట్టిన మానవసహిత యాత్రలకు, ఇతర గ్రహాలపై కార్యకలాపాల నిర్వహణకు కమ్యూనికేషన్స్‌ను చైనా దీని నుంచే నిర్వహించనుంది. ఎనిమిదేళ్ల జీవితకాలంతో క్యూకియావ్‌ను రూపొందించింది. తాజా ప్రయోగంలోనే తియాండు-1,2 అనే మినీ ఉపగ్రహాలను కూడా పంపింది. కమ్యూనికేషన్ నెట్‌వర్క్ సమూహాన్ని ఏర్పాటు సాధ్యాసాధ్యాలను వీటి ద్వారా పరీక్షించనుంది.



చంద్రుడి దక్షిణ ధ్రువంలో నిర్మించ తలపెట్టిన ల్యాబొరేటరీకి ఇవి నేవిగేషన్, రిమోట్‌సెన్సింగ్, కమ్యూనికేషన్ సేవలను అందిస్తాయి. 2019లో చంద్రుని ఆవలివైపు అడుగుపెట్టిన మొదటి, ఏకైక దేశంగా చైనా అవతరించింది. దీనికి కొనసాగింపు ఛాంగీ-6 మిషన్. అక్కడ నుంచి నమూనాలను సేకరించి భూమికి తిరిగి పంపడానికి ప్రయత్నం చేస్తోంది. ఈ దశాబ్దం చివరినాటికి చంద్రుడిపై మానవుల్ని పంపే మిషన్లపై అమెరికా, చైనాలు పనిచేస్తున్నాయి. క్యూకియావ్-2 కూడా ఛాంగీ-6లో భాగమే. ఈ ఏడాదిలో 100 మిషన్లను చైనా ప్లాన్ చేసింది. గతేడాదితో పోల్చితే ఇది 40 శాతం అధికం. ప్రభుత్వ యాజమాన్యంలోని స్పేస్ కాంట్రాక్టర్ చైనా ఏరోస్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ కార్పొరేషన్ దాదాపు 70 ప్రయోగాలను నిర్వహిస్తుంది. మిగిలినవి చైనా స్పేస్ స్టార్టప్‌లు చేపడతాయి. చైనా నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్‌కు సమర్పించిన నివేదికలో వాణిజ్య అంతరిక్ష ప్రయాణాన్ని ఒక ప్రధాన అభివృద్ధి చెందుతున్న పరిశ్రమగా గుర్తించినట్టు చైనా ప్రీమియర్ లీ కియాంగ్ అన్నారు. అయితే, ఆ కార్యకలాపాలు పొరుగు దేశాలతో ఉద్రిక్తతలను మరింత తీవ్రతరం చేస్తాయి. అలాగే, రాకెట్ శిధిలాలు కూడా ఆ దేశాల్లో కూలిపోయే ప్రమాదం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది. బుధవారం ప్రయోగించిన లాంగ్ మార్చ్ 8 రాకెట్ శిథిలాలు తమ దేశ దక్షిణ భాగం పనయ్ దీవుల్లో కూలిపోయినట్టు గుర్తించామని ఫిలిప్పీన్స్ స్పేస్ ఏజెన్సీ ధ్రువీకరించింది. అంతేకాదు, రాకెట్ ఎగువ దశలు నియంత్రణ కోల్పోయి వాతావరణంలోకి ప్రవేశించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది.

# ప్రపంచంలోనే సంతోషకరమైన దేశంగా మళ్లీ అదే.. భారత్ స్థానం ఎక్కడంటే?

గత దశాబ్ద కాలం నుంచి ప్రపంచంలోని సంతోషకరమైన దేశాల జాబితాను రూపొందిస్తుండగా.. వరుసగా ఏడో ఏడాది నార్డిక్ దేశం ఫిన్‌లాండ్ టాప్‌లో నిలిచింది. 2018 నుంచి వరుసగా ఫిన్‌లాండ్ మొదటి స్థానంలో నిలవడం పట్ల ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. నార్డిక్ దేశంలోని 5.5 మిలియన్ల మంది ప్రజలు తమను తాము నిశ్చలంగా విచారానికి గురయ్యే వారిగా అభివర్ణించుకుంటారు. బహిరంగంగా ఆనందాన్ని ప్రదర్శించడాన్ని అనుమానంతో చూస్తారని అంగీకరించారు. ఈ జాబితాలో టాప్ 10లో ఐరోపా దేశాలే ఉన్నాయి. ప్రపంచంలోనే సంతోషకరమైన దేశాల జాబితాలో మరోసారి ఫిన్‌లాండ్ మొదటి స్థానం దక్కించుకుంది. మొత్తం 143 దేశాల జాబితాలో ఫిన్‌లాండ్ తొలిస్థానంలో నిలవడం వరుసగా ఇది ఏడోసారి కావడం చెప్పుకోదగ్గ అంశం. 2018 నుంచి ఆ దేశం అగ్రస్థానం సాధిస్తూ వస్తోంది. ఇక, ఈ జాబితాలో భారత్ 123వ స్థానంలో నిలిచింది. గతేడాది కూడా భారత్ ఇదే స్థానంలో నిలవడం గమనార్హం. ఇక, తాలిబన్ల అరాచక పాలనలో మగ్గిపోతున్న అఫ్గనిస్థాన్ అట్టడుగున ఉంది. అత్యంత సంతోషంగా ఉన్న మొదటి పదింటిలోనూ నార్డిక్ దేశాలుగా పిలిచే ఉత్తర ఐరోపాలోని ఫిన్‌లాండ్ తర్వాత డెన్మార్క్,ఐస్‌లాండ్, స్వీడన్ నిలిచాయి. గత పదేళ్లుగా ఈ జాబితాను రూపొందిస్తుండగా.. తొలిసారి అమెరికా, జర్మనీలు టాప్ 20లో చోటుదక్కించుకోలేకపోయాయి. అమెరికా 23, జర్మనీ 24వ స్థానంలో నిలిచాయి. అనూహ్యంగా కోస్టారికా, కువైట్‌లో టాప్ 20లో చేరాయి. ఆ రెండు దేశాలు వరుసగా 12, 13 స్థానాల్లో నిలవడం విశేషం. ప్రపంచంలోని అతిపెద్ద దేశాలు సంతోషకరమైన దేశాల జాబితాలోని టాప్‌లో చేరలేదని నివేదిక పేర్కొంది. 'టాప్-10లో నిలిచిన నెదర్లాండ్, ఆస్ట్రేలియాలో మాత్రమే జనాభా 15 మిలియన్లకుపైగా ఉంది.. టాప్-20లో ఉన్న కెనడా, యూకేలో 30 మిలియన్లకుపైగా జనాభా ఉన్నారు' అని వ్యాఖ్యానించింది. అఫ్గనిస్థాన్, లెబనాన్, జోర్డాన్‌లో సంతోషం 2006-2010 మధ్య గణనీయంగా తగ్గుతుంటే.. సెర్బియా, బల్గేరియా, లాత్వియాల్లో పెరుగుదల సూచించింది. మూడు సంవత్సరాల వ్యవధిలో సగటు డేటా ఆధారంగా సున్నా నుంచి 10 వరకు హ్యాపీనెస్ స్కోర్‌ను కేటాయిస్తాయి.



జీడీపీ, సామాజిక మద్దతు, వ్యక్తిగత స్వేచ్ఛ,దాతృత్వం, ఆయుర్దాయం, అవినీతి స్థాయిలను జాబితాలో పరిగణనలోకి తీసుకుని ర్యాంకింగ్ ఇస్తారు. ఫిన్లాండ్‌లోని హెల్సింకి యూనివర్సిటీకి చెందిన రిసెర్చర్ జెన్నిఫర్ డీ పోలో మాట్లాడుతూ... ప్రకృతితో సన్నిహిత సంబంధం, ఆరోగ్యకరమైన పని-జీవిత సమతౌల్యత ఫిన్లాండ్ ప్రజల జీవిత సంతృప్తికి దోహదపడ్డాయని చెప్పారు. 'అదనంగా విజయవంతమైన జీవితం అంటే ఏమిటో మరింత సాధించగల అవగాహన కలిగి ఉండొచ్చు.. ఉదాహరణకు అమెరికాతో పోలిస్తే ఆర్థిక ప్రయోజనం తరుచూ సమానంగా ఉంటుంది' ఆమె చెప్పారు. బలమైన సంక్షేమ సమాజం, ప్రభుత్వ అధికారులపై నమ్మకం, తక్కువ స్థాయి అవినీతి, ఉచిత వైద్యం, విద్య కూడా కీలకమని పేర్కొన్నారు. ఫిన్‌లాండ్ సమాజం విశ్వాసం, స్వేచ్ఛ, ఉన్నత స్థాయి స్వయంప్రతిపత్తితో నిండిపోయింది' అని డి పోలా అన్నారు. ఈ ఏడాది నివేదిక కూడా ప్రపంచంలోని చాలా ప్రాంతాలలో యువతరం సంతోషంగా ఉన్నారని తెలిపింది. కానీ, ప్రాంతాలవారీగా వ్యత్యాసం ఉందని చెప్పింది. ఉత్తర అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లో 30 ఏళ్లలోపు యువతలో 2006-10 నుంచి సంతోషం తగ్గిపోగా.. పెద్దవయస్కులు సంతోషంగా ఉన్నారు. దీనికి విరుద్ధంగా మధ్య, తూర్పు ఐరోపాలో అన్ని వయసులవారిలో సంతోషం పెరిగింది. మధ్య ఐరోపాలోనూ ఇదే పరిస్థితి ఉంది. ఐరోపా తప్ప ప్రతి ప్రాంతంలోనూ సంతోషంలో వ్యత్యాసం పెరుగుతోందని, ఇది ఆందోళన కలిగించే పరిణామమని ఆథర్స్ వ్యాఖ్యానించారు.



# కూలిపోయిన బంగారు గని..

తవ్వకాలు జరుపుతుండగా ఒక్కసారి బంగారు గని కూలిపోయి, కార్మికులు అందులో చిక్కుకున్నాడు. ఊహించని ప్రమాదంతో భయాందోళనకు గురైన కార్మికులు... కేకలు వేశాయి. రష్యాలోని తూర్పు సైబీరియా ప్రాంతంలో మంగళవారం సాయంత్రం జరిగిన ఈ ఘటనలో 13 మంది శిథిలాల కింద చిక్కుకుపోయారు. అయితే, లోపల 15 మంది ఉండొచ్చని స్థానికులు చెబుతున్నారు. వీరి క్షేమ సమాచారం గురించి తెలియరాలేదు. ఆక్సిజన్ అందజేయడానికి ఏర్పాట్లు చేశారు. కమ్యూనికేషన్ నెలకొల్పినట్టు మాత్రం తెలిపారు. బంగారు గనుల్లో తవ్వకాలు జరుపుతుండగా ఊహించని ప్రమాదం సంభవించింది.

ఒక్కసారిగా గనులు కూలిపోవడంతో లోపలి 12 మందికిపైగా కార్మికులు చిక్కుకున్నారు. ఈ దుర్ఘటన రష్యాలోని తూర్పు సైబీరియా ప్రాంతంలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. అముర్ ప్రాంతంలో గల జైస్క్ జిల్లాలోని పయనీర్ మైన్ ఒక్కసారిగా కుప్పకూలిపోయినట్టు అధికారులు తెలిపారు. ప్రమాదంలో 13 మంది కార్మికులు చిక్కుకుపోయినట్లు వెల్లడించారు. అయితే, లోపల 15 మంది ఉండొచ్చని ప్రాంతీయ ప్రాసిక్యూటర్ కార్యాలయం తెలిపింది. వారంతా దాదాపు 410 అడుగుల లోతున చిక్కుకున్నట్టు పేర్కొంది. గని ప్రమాదం గురించి సమాచారం అందుకున్న అధికారులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారని వివరింరించింది. కమ్యూనికేషన్‌ను పునరుద్దరించి లోపలి చిక్కుకున్నవారితో మాట్లాడేందుకు ప్రయత్నిస్తున్నట్టు చెప్పింది. ప్రస్తుతం అక్కడ రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. లోపలికి ఆక్సిజన్ సరఫరా నిలిచిపోకుండా ఏర్పాట్లు చేసినట్టు రష్యా మీడియా తెలిపింది. కాగా, రష్యాలో అతిపెద్ద బంగారు గనుల తవ్వకాలు నిర్వహించే సంస్థల్లో పయనీర్ మైన్ ఒకటి అని రాయిటర్స్ నివేదించింది. ఇదిలా ఉండగా, గనిలో ప్రమాదానికి గల కారణాలు మాత్రం ఇంకా తెలియరాలేదు. కానీ, రష్యాలో ఇటువంటి ప్రమాదాలు సర్వసాధారణం. భద్రతాపరమైన చర్యలు తీసుకోకపోవడంతోనే గనులు కూలిపోయిన ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. నిబంధనలను ఉల్లంఘించడం వల్లే తాజా ఘటన జరిగినట్టు తెలుస్తోంది. కాగా, గతవారం ఆస్ట్రేలియాలోనూ ఓ బంగారు గని కూలిన ప్రమాదంలో ఒకరు చనిపోగా.. మరో 29 మంది గాయపడ్డారు. లోపలి చిక్కుకున్న వారిని తీసుకొచ్చేందుకు భారీ ఆపరేషన్ చేపట్టారు.



# సీతాఫలం తింటే గుండెకి మంచిదా..



శరీరంలో ఐరన్ లోపం ఉన్నవారికి మేలు చేసే పండ్లలో సీతాఫలం కూడా ఒకటి. ఈ పండులో ఐరన్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. దీంతో పాటు విటమిన్ సి, ఐరన్ పుష్కలంగా ఉంటుంది. అంతేకాకుండా ఈ పండు తింటే చాలా సమస్యలు దూరమవుతాయి.

సీతాఫలంలో పోషకాలు.. సీతాఫలంలో ఎన్నో విటమిన్స్, ఖనిజాలు ఉన్నాయి. ఇందులో విటమిన్ సి, విటమిన్ ఎ, విటమిన్ బి కాంప్లెక్స్, విటమిన్ కె, కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, జింక్‌లు పుష్కలంగా ఉన్నాయి. విటమిన్ సి ఇమ్యూనిటీని బలంగా చేస్తుంది. యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. విటమిన్ ఎ కళ్ళు, ఎముకలు, ఇమ్యూనిటీకి మంచిది.

గుండెకి.. సీతాఫలంలో పీచు పదార్థం ఎక్కువగా ఉంటుంది. ఇందులో విటమిన్స్, యాంటీ ఆక్సిడెంట్స్, మినరల్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె జబ్బులు రాకుండా కాపాడతాయి. రోజూ సీతాఫలం తింటే ధమనులు క్లీన్ అవుతాయి. గుండె జబ్బుల ప్రమాదం దూరమవుతుంది.

ఐరన్ కంటెంట్.. సీతాఫలంలో ఐరన్ కంటెంట్ ఇతర పండ్ల కంటే ఎక్కువగా ఉంటుంది. 100 గ్రాముల సీతాఫలంలో 6.7 మిల్లీగ్రాములు ఉంటుంది. ఇది రోజువారీ అవసరమైన ఐరన్‌లో 36 శాతం ఉంటుంది. రోజూ సీతాఫలాన్ని తింటే శరీరంలో ఐరన్ లోపం తగ్గుతుంది. దీంతో రక్తహీనత వంటి సమస్యలు దూరమవుతాయి. అందుకే, ఐరన్ లోపంతో బాధపడేవారు ఈ పండు తినాలి.


క్యాన్సర్..క్యాన్సర్ సమస్యని దూరం చేసేందుకు హెల్దీ ఫుడ్స్ తీసుకోవాలి. అందులో భాగంగా యాంటీ ఆక్సిడెంట్స్, ఫైటో కెమికల్స్ ఫ్రీ రాడికల్స్ వల్ల సెల్ డ్యామేజ్‌ని తగ్గిస్తాయి. ఇది క్యాన్సర్ అభివృద్ధిని నిరోధించడంలో సాయపడుతుంది. సీతాఫలం తింటే క్యాన్సర్ ఉన్నవారికి చాలా మంచిది. సీతాఫలంలో విటమిన్ ఎ, విటమిన్ బి6, విటమిన్ సి, జింక్, రాగి వంటి పోషకాలు ఉంటాయి. ఇవి చర్మ సమస్యలు, మొటిమలు, అలర్జీలు, ఇతర చర్మ సమస్యల్ని దూరం చేస్తాయి.

# జపనీస్ బనానా డైట్..



జపనీస్ బనానా డైట్.. ఇలా చేస్తే ఈజీగా బరువు తగ్గుతారట.. బరువు తగ్గడానికి చాలా మంది ట్రై చేస్తుంటారు. అందులో ఎన్నో డైట్స్ ఉన్నాయి. హెర్బల్ జ్యూస్‌లు, హెర్బల్ టీలు, సలాడ్స్ తినడం, ఫుడ్‌ని స్కిప్ చేయడం వంటివి చేస్తారు. వీటితో పాటు అరటిపండ్లు తింటే కూడా బరువు పెరుగుతారని అంటారు. కానీ, వీటిని ఎలా తింటే బరువు తగ్గుతారో ఇప్పుడు తెలుసుకుందాం.





ఉదయాన్నే అరటిపండ్లు.. జపాన్‌లో ఉదయాన్నే నీటిని తాగాలి. రూమ్ టెంపరేచర్‌లో ఉన్న నీరు. తర్వాత అరటిపండ్లతో అక్కడివారు వారి రోజుని ప్రారంభిస్తారు. ఉదయాన్నే వారి కడుపు నిండా ఈ పండుని తింటారు. 2, 3 అరటి పండ్లు తిన్నాక చాలా మందికి కడుపు నిండుగా ఉంటుంది.దీంతో రోజుకి సరిపడా పోషకాహారం అందినట్లుగా అవుతుంది. కడుపు నిండుగా ఉంటుంది. దీంతో ఎక్కువగా తినరు. కాబట్టి, బరువు తగ్గుతారు. వీటితో పాటు మరికొన్ని కూడా ఫాలో అవ్వాలి. 8 తర్వాత.. ఇక రాత్రి 8 తర్వాత ఎలాంటి ఫుడ్ తీసుకోవద్దు. ముఖ్యంగా స్వీట్స్ అస్సలు తినొద్దు. వీటితో పాటు పాలు, పాల ఉత్పత్తులు, ఆల్కహాల్, కెఫిన్‌కి దూరంగా ఉండాలి. రాత్రుళ్ళు తక్కువగా తింటే హాయిగా నిద్రపడుతుంది. దీంతో బాడీకి రెస్ట్ అందుతుంది. దీంతో పాటు నీరు కూడా ఎక్కువగా తీసుకోవాలి.





ఎలా పనిచేస్తుంది.. బరువు తగ్గడంలో ఉదయాన్నే అరటిపండు తిని, రాత్రుళ్ళు స్నాక్స్ తినకపోవడం అనేది మంచి ప్రభావాన్ని తీసుకొస్తుంది. అరటిపండులో ఫైబర్‌తో పాటు మంచి పోషకాలు ఉంటాయి. ఇవి హెల్దీగా ఉదయాన్నే బూస్ట్‌ని అందిస్తాయి. ఎక్కువసేపు కడుపు నిండుగా ఉండేలా చేస్తాయి. బరువు తగ్గడానికి హెల్ప్ చేస్తుంది.

నిపుణుల ప్రకారం.. అయితే, ఉదయాన్నే అరటిపండు తినడం అందరికీ ఒకేలా ఉండదు. వ్యక్తి నుంచి వ్యక్తికి మారుతుంటాయి. అరటిపండ్లు పోషకాలతో నిండి ఉన్నప్పటికీ బ్రేక్‌ఫాస్ట్ బదులు తింటే పూర్తిగా పోషకాహారం అందినట్లు కాదు. ఇందుకోసం ఎక్కువ రకాల పండ్లు, కూరగాయలు, లీన్ ప్రోటీన్, హెూల్ గ్రెయిన్స్ తినాలి. దీని వల్ల బరువు తగ్గుతారు. ఈ డైట్‌లో వర్కౌట్ చేయకపోయినా పర్లేదు. లేదు మీరు వాకింగ్, జాగింగ్ చేసినా బానే ఉంటుంది. హ్యాపీగా ఈ డైట్‌లో తింటూనే బరువు తగ్గండి.

# అన్‌వాంటెడ్ హెయిర్ దూరమవుతుంది

చాలా మందికి ఫేస్‌పై అన్ వాంటెడ్ హెయిర్ ఉంటుంది. ఇది చూడ్డానికి ఇబ్బందిగా ఉంటుంది. ఈ సమస్యని దూరం చేయాలంటే కొన్ని ఇంటి చిట్కాలు హెల్ప్ చేస్తాయి. అవేంటో చూద్దాం. మగవారికి గడ్డం పెరగడం కామన్. అది వారికి అందంగా ఉంటుంది. కానీ, కొంతమంది ఆడవారికి హార్మోన్స్ ప్రాబ్లమ్ వల్ల చాలా మందికి అవాంఛిత













రోమాలు వస్తాయి. గడ్డం దగ్గర పెదవుల పైన ఇలా వస్తుంటుంది. దీని వల్ల వారికి ఇబ్బందిగా ఉంటుంది. ఆ సమస్యని దూరం చేసేందుకు ప్రతిసారి పార్లర్స్ వెళ్తుంటారు. కానీ, కొన్ని టిప్స్ ఫాలో అవ్వొచ్చు. అవేంటో తెలుసుకోండి.

చిన్నారులలో నమ్మకం మరియు భద్రతా భావం కలిగించడం ఎలా..!

కారణాలు.. చాలా మందికి హార్మోన్ల ఇన్ బ్యాలెన్స్, జన్యుశాస్త్రం కారణంగా అవాంఛిత రోమాలు వస్తుంటాయి. వీటిని దూరం చేసేందుకు ఇంటి చిట్కాలు కూడా ఉన్నాయి.

బొప్పాయి మాస్క్.. బొప్పాయి, పసుపు మాస్క్ కూడా జుట్టు కుదుళ్ళని బలహీనపరుస్తుంది. కాబట్టి, దీనిని కూడా వాడొచ్చు. పండిన బొప్పాయి పండుని పేస్టులా చేయండి. ఇందులో పసుపుతో కలపి మాస్క్‌లా చేయండి. దీనిని ఫేస్‌పై అప్లై చేసి 15 నుంచి 20 నిమిషాల పాటు అలానే ఉంచి క్లీన్ చేయండి. షుగర్, లెమన్ స్క్రబ్.. చక్కెర, నిమ్మరసంతో తయారు చేసిన స్క్రబ్ కూడా చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేస్తుంది. ముఖంపై వెంట్రు కల్ని దూరం చేస్తుంది. ఈ ప్యాక్ కోసం చక్కెర, నిమ్మరసాన్ని బాగా మిక్స్ చేయండి. దీనిని ముఖంపై స్క్రబ్ చేయండి. కాసేపటి తర్వాత గోరువెచ్చని నీటితో క్లీన్ చేయండి.


ఎగ్ మాస్క్.. చర్మాన్ని బిగుతుగా మార్చే గుణాలు గుడ్డులో ఉన్నాయి. గుడ్డులోని తెల్లసొనలో కొద్దిగా చక్కెర పిండి, మొక్కజొన్న పిండి వేసి మాస్క్‌లా వేయండి. ముఖానికి అప్లై చేసి ఆరిన తర్వాత పీల్ మాస్క్‌లా తీసేయండి. దీని వల్ల ఫేషియల్ హెయిర్ దూరమై చర్మం ఎక్స్‌ఫోలియేట్ అవుతుంది. అన్ వాంటెడ్ హెయిర్‌ని రిమూవ్ చేయడంలో ఈ రెండు కూడా చాలా బాగా పనిచేస్తాయి. పసుపులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. పాలు ఎక్స్‌ఫోలియేట్‌గా పనిచేస్తాయి. ఈ రెండింటిని కలిపి సమస్య ఉన్న దగ్గర అప్లై చేసి 15 నుంచి 20 నిమిషాల పాటు అలానే ఉంచి గోరువెచ్చని నీటితో క్లీన్ చేసుకోండి. ఓట్స్, అరటిపండు.. ఓట్స్‌లో అరటిపండు కలపాలి. దీనిని స్క్రబ్‌లా చేయొచ్చు. ముందుగా ఈ రెండింటిని బాగా కలపి ముకానికి అప్లై చేసి 15 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో క్లీన్ చేయండి. నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం.

# ఈ ప్యాక్, ఆయిల్ అప్లై చేస్తే జుట్టు రాలడం తగ్గుతుంది..





రాలే







పొడవైన, నల్లని వెంట్రుకలు అంటే అందరికీ ఇష్టమే. కానీ, నేటి కాలంలో చాలా కారణాల వల్ల జుట్టు రాలుతుంది. చిన్న వయసులోనే జుట్టు తెల్లబడడం, రాలిపోవడం వంటి సమస్యలు వస్తున్నాయి. మగవారిలో, ఆడవారిలోనూ ఈ సమస్య కామన్‌గా మారింది. ఈ సమస్యని తగ్గించేందుకు నూనెలు, షాంపూలు మారుస్తుంటారు. అలా కాకుండా కొన్ని ఇంటి చిట్కాలు వాడొచ్చు. అవేంటో తెలుసుకోండి. ఉల్లిపాయ.. ఉల్లిపాయలో ఎన్నో గొప్ప గుణాలు ఉన్నాయి. అవన్నీ కూడా ఆరోగ్యానికి చాలా మంచిది. కేవలం ఆరోగ్యానికే కాదు.. అందానికి కూడా ఉల్లిపాయ హెల్ప్ చేస్తుంది. జుట్టు సమస్యకి ఉల్లి చెక్ పెడుతుంది. అందుకోసం ఏం చేయాలో తెలుసుకోండి. తయారీ విధానం.. ముందుగా మీడియం సైజ్‌లో ఉన్న రెండు ఉల్లిపాయ తొక్క తీసి నాలుగు ముక్కలుగా చేయాలి. వీటిని మిక్సీజార్‌లో వేయాలి. అరగ్లాసు నీరు పోసి పేస్టులా చేయాలి.దీనిని తలకి, స్కాల్ప్, జుట్టు కుదుళ్ళకి అప్లై చేయాలి. వేళ్ళతో బాగా మసాజ్ చేయాలి. అరగంట పాటు ఆరనివ్వాలి. తర్వాత కెమికల్స్ లేని సాంపూతో జుట్టుని క్లీన్ చేయండి. కరివేపాకు.. కరివేపాకులో ఎక్కువగా ప్రోటీన్, బీటా కెరోటిన్స్ ఉంటాయి. ఇవి జుట్టు రాలడాన్ని తగ్గించడంలో కీ రోల్ పోషిస్తాయి. కాబట్టి, వీటిని హెయిర్ ప్యాక్స్, ఆయిల్‌లా ప్రిపేర్ చేసి వాడితే జుట్టు రాలడం తగ్గుతుంది.

ఏం చేయాలంటే.. ముందుగా చిన్న పాన్ తీసుకుని మూడు, నాలుగు టేబుల్ స్పూన్ల కొబ్బరినూనెని వేడి చేయండి. ఆ తర్వాత నూనెలో కరివేపాకు వేసి మరిగించండి. తర్వాత గ్యాస్ స్టౌ ఆఫ్ చేయాలి. తర్వాత నూనెని చల్లారనివ్వండి. ఈ నూనెని వడకట్టి తర్వాత జుట్టుకి అప్లై చేయాలి. రెండు చేతులతో మసాజ్ చేయాలి. తర్వాత గంట పాటు అలానే ఉండి మైల్డ్ షాంపూతో తలస్నానం చేయండి. ఉసిరి.. మనందరికీ తెలిసినట్లుగా ఉసిరిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది స్కాల్ప్ రక్త ప్రసరణ పెంచుతుంది. జుట్టు సమస్యల్ని దూరం చేస్తుంది.

ఆయిల్ మసాజ్.. తలస్నానాకి ముందు తలకి కొబ్బరినూనె రాయండి. బాగా జుట్టుని మసాజ్ చేయండి. దీని వల్ల రక్త ప్రసరణ అందుతుంది. దీని కారణంగా వెంట్రుకలకి పోషణ అందుతుంది. దీంతో జుట్టు పెరుగుతుంది. రాలడం తగ్గుతుంది.

# అచ్చు రెస్టారెంట్ దానిలా ఉంటుంది..!











ఈ టిప్స్ ఫాలో అయితే.. మీ కూరల్లో గ్రేవీ చిక్కగా వస్తుంది, అచ్చు రెస్టారెంట్ దానిలా ఉంటుంది..!

రెస్టారెంట్ కర్రీస్.. థిక్ గ్రేవీతో, మంచి కలర్‌తో చూడగానే తినేయాలని అనిపిస్తాయి. ఇంట్లో వండినప్పుడు ఎంత ట్రై చేసినా అలారావు. కొన్నిసార్లైతే.. చిక్కటి గ్రేవీ కోసం ట్రై చేస్తే.. పలుచగా, జారుడుగా వస్తుంటుంది. మన కష్టం అంతా వృథా అయిపోతుంది. కూర వండేప్పుడు కొన్ని టిప్స్ ఫాలో అయితే.. గ్రేవీ చిక్కగా, టేస్టీగా వస్తుంది.

జీడి పప్పుతో.. పనీర్ గ్రేవీ, కాజూ మసాలా, ఆలూ మసాలా, చికెన్ మసాలా, పన్నీర్ మఠర్ మసాల వంటి రిచ్ గ్రేవీ కూరలు వేండేప్పుడు జీడిపప్పు పేస్ట్‌ని ఉపయోగించండి. దీనిలో కొన్ని జీడిపప్పుల్ని వేయించుకొని మెత్తటి పేస్ట్‌లా చేసుకొని కూర ఉండికేప్పుడు తిప్పుతూ మిక్స్ చేసేయండి. ఇది కర్రీ టేస్ట్ కూడా పెంచుతుంది, ఆరోగ్యానికి కూడా మంచిది. జీడిపప్పుకు బదులుగా.. బాదం, గుమ్మడి, నువ్వులు, పల్లీలు కూడా వాడుకోవచ్చు.

పెరుగుతో.. కొన్ని రకాల మసాల కూరల్లో.. పెరుగు, ఫ్రెష్ క్రీమ్‌లను వాడి చిక్కటి గ్రేవీ తీసుకురా వచ్చు. ఒక బౌల్‌లో చిక్కటి పెరుగు తీసుకుని బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని కూరలో వేసి కలపాలి. కలిపే ముందు గ్యాస్ సిమ్‌లో పెట్టుకుంటే.. పెరుగు తరకలుగా రాకుండా ఉంటుంది. దీనిలో కొద్దిగా మసాలా, కారం వేస్తే గ్రేవి చిక్కగా రుచికరంగా వస్తుంది. పెరుగు కర్రీకి మంచి మైల్డ్ టేస్ట్ తీసుకొస్తుంది.

శనగపిండి కలపొచ్చు.. కూర గ్రేవి చిక్కగా మారడానికి.. రెండు టేబుల్‌స్పూన్ల వేయించిన శెనగపిండిని ఒక గిన్నెలో తీసుకొని నీళ్లు పోస్తూ, ఉండలు కట్టకుండా మరీ చిక్కగా కాకుండా, మరీ జారుడుగా కాకుండా కలుపుకోవాలి. ఆపై దీన్ని ఉడుకుతున్న కూరలో వేసి బాగా కలపాలి. శనగపిండి కూర టేస్ట్‌ను కూడా పెంచు తుంది. శనగ పిండి ఆరోగ్యానికీ ఎంతో మేలు చేస్తుంది. టమాటాతో.. ఒక ప్యాన్‌లో కొద్దిగా నూనె వేసి కొన్ని ఉల్లిపాయ ముక్కలు, వెల్లుల్లి రెబ్బల్ని దోరగా వేయించాలి. ఆపై ఒక బౌల్ టొమాటో ముక్కల్ని వేసి.. ఓసారి కలిపి మూత పెట్టి మగ్గనివ్వాలి. బాగా మగ్గిన తర్వాత వీటిని పూర్తిగా చల్లారనిచ్చి మిక్సీ పట్టుకుంటే.. రుచికరమైన టొమాటో ప్యూరీ సిద్ధం. ఇలా తయారుచేసిన ప్యూరీని ఏ కర్రీలోనైనా నేరుగా వాడేయచ్చు. ఇది కూరకు రిచ్ లుక్, గ్రేవీని కూడా తీసుకొస్తుంది.

# పిల్లలకి రాత్రిపూట జ్వరం రాకుండా ఉండేందుకు..





పిల్లలకి రాత్రిపూట జ్వరం రాకుండా ఉండేందుకు ఏం చేయాలంటే.. వాతావరణంలో మార్పులు రావడం వల్ల చాలా ఆరోగ్య సమస్యలు వస్తాయి. ఈ టైమ్‌లో పెద్దలకే కాదు పిల్లలకి కూడా సమస్యలు వస్తాయి. అందులో భాగంగా పిల్లలు జలుబు, జ్వరం వస్తుంటుంది. ముఖ్యంగా రాత్రుళ్ళు జ్వరం ఎక్కువగా వస్తుంది. దీనికి గల కారణాలు ఏంటో తెలుసుకుందాం.

కారణాలు.. సాధారణంగా పిల్లలకి రాత్రి పూట జ్వరం రావడానికి ఇన్ఫెక్షన్ కారణమవ్వొచ్చు. న్యుమోనియా, యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ కారణంగా కూడా పిల్లలకి రాత్రి జ్వరం వస్తుంది. అదనంగా శ్వాసకోశ ఇన్ఫెక్షన్ కారణంగా పిల్లలకి జ్వరం వస్తుంది. నిపుణుల ప్రకారం, కొంతమంది పిల్లలకి రాత్రి జ్వరం వస్తే మరికొంతమందికి మధ్యాహ్నం రాత్రి కూడా ఫీవర్ ఉంటుంది. పిల్లలకి 2 నుండి 3 రోజుల పాటు ఎక్కువ జ్వరం ఉంటుంది. కొంతమంది పిల్లలకి రాత్రి, మధ్యాహ్నం జ్వరం వస్తుంది. ఈ సమయంలో ముక్కు కారటం, గొంతు నొప్పి, ఎరుపు, అసౌకర్యం, చిరాకు ఉంటుంది.










జీర్ణ సమస్యలు.. జీర్ణ కోశ ఇన్ఫెక్షన్ కారణంగా కూడా జ్వరమొస్తుంది. అతిసారం వంటి సమస్యలు ఉంటే రాత్రి పూట జ్వరం వస్తుంది.

చెవి ఇన్ఫెక్షన్స్.. చెవి ఇన్ఫెక్షన్ కారణంగా పిల్లలకి జ్వరం వస్తుంది. ఇన్ఫెక్షన్స్ పెరిగేకొద్దీ ఇమ్యూనిటీ తగ్గిపోతుంది. ఇది పిల్లల్లో జ్వరానికి కారణమవుతుంది. అందుకే రాత్రిపూట జ్వరం వస్తుంది.

దంతాలు.. పిల్లలకి పళ్ళు వచ్చేటప్పుడు కూడా జ్వరమొస్తుంది. ఈ కాలంలో పిల్లల నిద్ర సమయం మారుతుంది. దీని కారణంగా రాత్రిపూట జ్వరం ఎక్కువగా నిద్ర వస్తుంది. ఇబ్బందిగా కూడా ఉంటుంది.పిల్లలకి 2 నుండి 3 రోజుల పాటు ఎక్కువ జ్వరం ఉంటుంది. కొంతమంది పిల్లలకి రాత్రి, మధ్యాహ్నం జ్వరం వస్తుంది. ఈ సమయంలో ముక్కు కారటం, గొంతు నొప్పి, ఎరుపు, అసౌకర్యం, చిరాకు ఉంటుంది.


ఎలా తగ్గించాలి.. పిల్లలని శుభ్రంగా ఉంచండి. వారికి కూడా క్లీన్‌గా ఉండడం నేర్పించండి. బయటి నుండి వచ్చాక చేతులు, కాళ్ళు కడగడం, భోజనం చేసే ముందు సబ్బుతో చేతుల కడుక్కోవడం ముఖ్యం. పిల్లల వయసు ప్రకారం క్రమం తప్పకుండా టీకాలు వేయండి. దీనికోసం డాక్టర్‌ని కనుక్కోవచ్చు. దగ్గు, జలుబు, జ్వరం, మరేదైనా ఇన్ఫెక్షన్ ఉన్న పిల్లల దగ్గర్నుంచి దూరంగా ఉంచండి. పిల్లల గదిని ప్రశాంతంగా ఉంచండి. హ్యాపీగా నిద్రపోనివ్వండి. పిల్లల ఆహారంలో అవసరమైన మార్పులు చేయండి. పౌష్ఠికాహారాన్ని ఇవ్వండి. దీని వల్ల ఇన్ఫెక్షన్స్ దూరమవుతాయి. జ్వరం ఎక్కువ రోజులు వస్తే రెగ్యులర్‌గా చెక్ చేయండి.





# మా ఇంట్లో ఆంజనేయుడిపై సూర్యకిరణాలు

ప్రత్యేక వీడియో పంచుకున్న మెగాస్టార్ చిరంజీవి అగ్ర కథానాయకుడు చిరంజీవి ఆంజనేయస్వామికి పరమభక్తుడనే విషయం తెలిసిందే. గురువారం హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఆయన ఒక ప్రత్యేక వీడియోను అభిమానులతో పంచుకున్నారు. తన ఇంటిలోని పూజా మందిరంలో చోటుచేసుకొన్న ఓ అపురూప దృశ్యాన్ని ఈ వీడియోలో చూపించారు. ప్రత్యక్ష దైవం ఆ సూర్య భగవానుడి కిరణాలు మా ఇలవేల్పు హనుమంతుడిని స్పృశిస్తున్న అద్భుతమైన సన్నివేశాన్ని మీతో పంచుకుంటున్నాను' అని ఆయన ఈ వీడియో షేర్ చేశారు. హనుమాన్ జయంతి సందర్భంగా మా పూజా మందిరంలో జరిగిన ఒక విశేషాన్ని మీతో పంచుకోవాలని ఈ వీడియో చేస్తున్నా. ప్రతి సంవత్సరం డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి నెలల్లో సూర్యకిరణాలు సప్త వర్ణాలుగా మారి మా పూజా మందిరంలో ఉన్న హనుమంతుడిని స్పృశిస్తూ ప్రసరించడం చూస్తుంటే ఆ అనుభూతిని మాటల్లో చెప్పలేను. ఇటీవల మనం అయోధ్యలో బాలరాముడి నుదిటిపై సూర్యకాంతి పడి మెరిసిన అద్భుతాన్ని చూశాం. అలాగే కోణార్క్, అరసవల్లి దేవాలయాల్లో కూడా సూర్య కిరణాలు భగవంతుడిని తాకే విశేషం అందరికీ తెలిసిందే. అలాంటి దైవానుభూతి మా ఇంట్లోనూ ఆంజనేయుడిని స్పృశించడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నా' అని చిరంజీవి తెలిపారు. అనంతరం అందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు చెప్పారు.








# రణబాలిలో ఇంటెన్స్ లుక్‌లో విజయ్

విజయ్ దేవరకొండ హీరోగా, రాహుల్ సంకృత్యన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ పీరియడ్ యాక్షన్ డ్రామా 'రణబాలి'. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ అనంతపురంలో శరవేగంగా జరుగుతోంది. అయితే, తాజాగా ఈ షూటింగ్ స్పాట్ నుండి ఒక వీడియో లీక్ అయింది. ఇందులో విజయ్ దేవరకొండ మునుపెన్నడూ చూడని విధంగా చాలా ఇంటెన్స్ లుక్‌లో కనిపిస్తున్నాడు. లీకైన ఫుటేజీలో విజయ్ ఉగ్రరూపంతో కనిపిస్తున్నాడు. ముఖ్యంగా ఆయన డైలాగ్ డెలివరీ వాయిస్ మోడ్యులేషన్ పీక్స్‌లో ఉందనే చెప్పాలి. ఊర మాస్ డైలాగులు థియేటర్లలో విజిల్స్ వేయించడం ఖాయమనిపిస్తోంది. ఈ లీక్డ్ వీడియో చూస్తుంటే.. పవర్ ఫుల్ యాక్షన్స్ సీక్వెన్స్ తెరకెక్కిస్తున్నట్టుగా అనిపిస్తోంది. ఈ సినిమాలో విజయ్ బాడీ లాంగ్వేజ్, ఆ యాస ఆయన కెరీర్‌లోనే అత్యుత్తమంగా నిలుస్తాయని ఫ్యాన్స్ భావిస్తున్నారు. 'ట్యాక్సీవాలా' తర్వాత విజయ్-రాహుల్ సంకృత్యన్ కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా ఇది. పైగా ఇందులో రష్మిక మందన్న కథానాయికగా నటిస్తుండటంతో అంచనాలు ఆకాశాన్నంటాయి. అయితే, లీకైన వీడియో చూసి ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నప్పటికీ, చిత్ర బృందం మాత్రం ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ మధ్య వస్తున్న సినిమాలన్నీ కూడా ఇలాంటి లీకుల బారిన పడుతున్నాయి. మేకర్స్ ఎన్ని జాగ్రత్తలు తీసుకున్న లీకుల బెడద తప్పడం లేదు. కానీ, రణబాలి లీక్ మాత్రం.. ఈసారి రౌడీ హీరో రష్మికతో కలిసి బి÷-గగెస్ట్ బ్లాక్‌బస్టర్‌ను కొట్టడం ఖాయమని

# డెకాయిట్ మూవీపై ప్రేక్షకుల్లో ఆసక్తి



అడవి శేష్‌కు జోడీగా మృణాల్ ఠాకూర్

టాలీవుడ్ యంగ్ హీరో అడివి శేష్ నటిస్తున్న తాజా చిత్రం 'డెకాయిట్' ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ ఆసక్తిని రేకెత్తిస్తోంది. షనీల్ డియో దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా రివెంజ్ డ్రామా, రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ మేళవింపుగా రూపొందుతోంది. కథ, ట్రీట్‌మెంట్ పరంగా కొత్తదనం చూపించే ప్రయత్నం చేస్తున్నట్లు చిత్రబృందం చెబుతోంది. ఈ చిత్రంలో శేష్‌కు జోడీగా మృణాల్ ఠాకూర్ నటించడం మరో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, గ్లింప్స్ సినిమాపై మంచి బజ్‌ను సృష్టించాయి. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. ఇక తాజాగా సినిమా ప్రమోషన్లలో భాగంగా అడివి శేష్ అభిమానులతో సోషల్ మీడియా ద్వారా ముచ్చటిస్తూ కీలక ప్రకటన చేశాడు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 'డెకాయిట్' ట్రైలర్‌ను ఏప్రిల్ 4న విడుదల చేయనున్నట్లు ప్రకటించాడు. ఈ ట్రైలర్‌తో సినిమాపై ఉన్న అంచనాలు మరింత పెరుగుతాయని మేకర్స్ ధీమాగా ఉన్నారు. ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తుండగా, సునీల్ నారంగ్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. భారీ నిర్మాణ విలువలతో ఈ ప్రాజెక్ట్ రూపొందుతోంది. తెలుగుతో పాటు హిందీలో కూడా ఈ సినిమాను విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఇక ఈ సినిమాలో ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్, బాలీవుడ్ దర్శకుడు-నటుడు అనురాగ్ కశ్యప్ కీలక పాత్రల్లో కనిపించనుండటం విశేషం. వారి పాత్రలు కథకు బలాన్ని అందించనున్నాయని టాక్ వినిపిస్తోంది. సంగీతాన్ని భీమ్స్ సిసిరోలియో అందిస్తుండగా, టెక్నికల్‌గా కూడా సినిమా ఉన్నత స్థాయిలో ఉండబోతోందని చిత్ర యూనిట్ చెబుతోంది. అడివి శేష్ తన కెరీర్‌లో ఎప్పుడూ కంటెంట్ ఆధారిత సినిమాలతోనే గుర్తింపు పొందాడు. ఇప్పుడు 'డెకాయిట్'తో మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకుంటాడా అన్న ఆసక్తి నెలకొంది. మొత్తానికి ట్రైలర్ రిలీజ్‌తో 'డెకాయిట్'పై ఉన్న హైప్ మరింత పెరగడం ఖాయం.

# వారణాసిలో రాముడు ఎలా ఉంటాడో?

దర్శకధీరుడు రాజమౌళి ప్రస్తుతం టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబుతో 'వారణాసి' అనే భారీ ప్రాజెక్ట్ చేస్తున్నారు. గ్లోబల్ అడ్వెంచర్‌గా వస్తున్న ఈ సినిమా హాలీవుడ్ స్థాయికి ఏ మాత్రం తగ్గకుండా.. దాదాపు వెయ్యి కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతోంది. ఈ సినిమాను రామాయణాన్ని టచ్ చేస్తూ ఊహకందని విధంగా.. విజువల్ వండర్‌గా రూపొందిస్తున్నాడు రాజమౌళి. దీంతో మహేష్ బాబు రాముడి లుక్ ఎలా ఉంటుందా? అని అంతా ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు. ఇప్పటికే వారణాసి వీడియో గ్లింప్స్ అదిరిపోయింది. తాజాగా బాలీవుడ్ హీరో రణ్‌బీర్ కపూర్ నటిస్తున్న 'రామాయణ' సినిమా టీజర్ రిలీజ్ చేశారు. ఇది చూసిన తర్వాత.. వారణాసి రాముడి లుక్ రివీల్ అయితే మాత్రం.. ఇలా ఉండదని అర్థమవుతోంది. రాముడిగా రణ్‌బీర్ కపూర్ లుక్ బాగున్నప్పటికీ.. రాజమౌళి రాముడు ఎలా ఉంటాడా అన్న ఆసక్తి మాత్రం పెరుగతోంది. ఎందుకంటే.. శ్రీరాముడి సీన్ షూట్ తర్వాత.. ఇన్ని రోజుల కష్టానికి ఈ ఒక్క షాట్ చాలు.. అని అనిపించిందని స్వయంగా మహేష్ బాబునే ఓసారి చెప్పుకొచ్చాడు. కాబట్టి.. లుక్స్ పరంగానే కాదు, విజువల్ పరంగాను వారణాసి టాప్ నాచ్ అనేలా ఉంటుందని చెప్పడంలో సందేహం అక్కర్లేదు.






# రామాయణ టీజర్ విడుదల

రణ్‌బీర్ కపూర్ ప్రధాన పాత్రలో నితీశ్ తివారీ దర్శకత్వంలో రానున్న సినిమా 'రామాయణ' ఇప్పుడు ఆసక్తి రేకెత్తిస్తోంది. హనుమాన్ జయంతి సందర్భంగా ఈ చిత్రం టీజర్‌ను విడుదల చేశారు. రాముడి పాత్రలో రణ్‌బీర్ ఆకట్టుకుంటున్నారు. వీఎఫ్ఎక్స్ ఈ టీజర్‌కు హైలైట్ గా నిలిచాయి. సుమారు రూ.4000కోట్లతో ఈ ప్రాజెక్ట్ రూపొందుతోంది. మొదటి భాగం దీపావళికి ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రభాస్ ఆదిపురుష్ అంతగా ఆకట్టుకోలేక పోయిన తరవాత వస్తున్న ఈ సినిమాపై భారీగా అంచనాలు ఉన్నాయి. సీతగా సాయిపల్లవి నటిస్తుండగా, రావణుడిగా యశ్ నటిస్తున్నారు. 'రామాయణ' ప్రాజెక్ట్‌లో భాగం కావడంపై నటుడు రణ్‌బీర్ కపూర్ మీడియా మీట్‌లో మాట్లాడారు. ఇలాంటి అద్భుతమైన చిత్రాల్లో నటించాలని తాను అనుకున్నానని.. తన కల నెరవేరిందన్నారు. 2000లో విజువల్ ఆర్ట్స్‌కు సంబంధించి విదేశాల్లో శిక్షణ తీసుకున్నా. ఓసారి నా మిత్రుడు.. నువ్వు ఏం కావాలనుకుంటున్నావు? అమెరికాలోనే స్థిరపడి వర్క్ చేయాలనుకుంటున్నావా? అని అడిగాడు. మా సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే సినిమాతో అమెరికా వస్తా అని బదులిచ్చా.




## ఏడేళ్ల కల సాకారం కాబోతోంది రామాయణ దర్శకుడు నితీశ్ తివారీ

బాలీవుడ్ నటుడు రణ్‌బీర్ కపూర్, దర్శకుడు నితీశ్ తివారీ కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న భారీ చిత్రం 'రామాయణ' సినిమాకు సంబంధించిన ఒక ప్రత్యేక వీడియోను గురువారం చిత్రబృందం విడుదల చేసింది. రాముడి పాత్రలో రణ్‌బీర్ లుక్ ఎలా ఉంటుందనేది ఈ వీడియోతో తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో దర్శకుడు నితీశ్ తివారీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ క్షణం కోసం తాను ఏడేళ్లుగా ఎదురుచూస్తున్నానని చెప్పారు. రామాయణ' కోసం సుమారు ఏడు సంవత్సరాల నుంచి వర్క్ చేస్తున్నా. చిత్రీకరణ ఎన్నో సవాళ్లతో కూడుకున్నది. కాకపోతే, గత ఏడేళ్లలో ప్రతిక్షణం నాకు గుర్తుకొచ్చింది ప్రేక్షకులు మాత్రమే. ప్రేక్షకుల రియాక్షన్ ఎలా ఉంటుందా? అని ఎదురుచూస్తూ సమయాన్ని గడిపా. ఈరోజు మీ అందరి రియాక్షన్ చూసిన తర్వాత నా ఎదురుచూపులకు తగిన ప్రతిఫలం దక్కిందని నితీశ్ తివారీ అన్నారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ కోసం ప్రపంచవ్యాప్తంగా 10,000 మంది వర్క్ చేస్తున్నారని టీమ్ ప్రకటించింది.




Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.